# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 24, మే 2023 | 16 పేజీలు


## సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం



8లో...

2లో..



# రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్య సేవలు అందాలి

దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పంపిణీ ప్రారంభం

సబ్ సెంటర్ నిర్మాణానికి వారం రోజుల్లో మరో రూ.400 కోట్ల నిధులు విడుదల

సబ్‌సెంటర్ నిర్మాణ టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు త్వరగా ప్రారంభించాలి

ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యసేవలు అందాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పేర్కొన్నారు. జిల్లాలలో అందుతున్న వైద్య సేవలపై జిల్లా కలెక్టర్‌లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రభుత్వం మంజూరు చేసిన పల్లె, బస్తీ దవఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్‌సెంటర్‌లు, త్వరగా పూర్తిచేసి నిర్దేశిత వైద్యసేవలను ప్రజలకు అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు.

## దంచికొట్టిన వాన.. తడిసి ముద్దయిన

# ధాన్యం

**జమ్మికుంట, ప్రభాతవార్త:** హుజురాబాద్ డివిజన్ పరిధిలోని అనేక గ్రామాలలో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. అమ్మేకపోతే అడవి.. కొనకపోతే కొరివి అన్నట్లుగా ఉంది. కొనుగోలు జరగక నెల రోజులుగా మార్కెట్ యార్డులో, రోడ్లపైన గన్ని సంచుల కోసం ఎదురుచూస్తుండగా మంగళవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఒక్కసారిగా ఆకాల వర్షం పెనుగాలులు ఉరుములతో దంచికొట్టింది. దీనితో ఎక్కడ పోసిన ధాన్యం అక్కడనే తడిసి ముద్దయింది.



### కమాలాపూర్‌లో నడిరోడ్డుపై రైతుల ఆందోళన

2లో..

# రెచ్చిపోతున్న వీధి కుక్కలు



2లో...

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** వీధి కుక్కలు చిన్నారులను, పశువులు, వాహనదారులను వెంబడిస్తూ దాడులు చేసి గాయపర్చినా సంబంధిత అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో జగిత్యాల జిల్లాలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

రోడ్డు వెంట మనుషల, పశువుల పై దాడులు

టిఆర్‌నగర్‌లో కుక్కల దాడితో బాలుడికి తీవ్రగాయాలు

భయాందోళనలో ప్రజలు, రైతులు, గొర్రెల కాపరులు

వెంటనే అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలి

# సబ్ సెంటర్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి - కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సబ్ సెంటర్ల నిర్మాణ టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు.



2లో...

# దంచికొట్టిన వాన.. తడిసి ముద్దయిన ధాన్యం

మొదటి పేజి తురువాయి..



జమ్మికుంట పాత మార్కెట్ యార్డులో వర్షానికి వరిధాన్యం కొట్టుకపోగా, కొత్త మార్కెట్ యార్డులో కాంటాల కోసం ఆరబోసిన మొక్కజొన్నలు తడిసి ముద్దయ్యాయి. రైతులు ఏమి తోయని దిక్కులేని స్థితిలో ఉండిపోయారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆధేశాలను ఐకెపి కేంద్రాలు, సింగిల్‌విండో సొసైటీలు తూచతప్పకుండా పాటిస్తే ఈ పాటికి రైతుల నుండి ధాన్యం కొనుగోలు పూర్తయ్యేవి. తాలు, మట్టి, తరుగు, గన్ని సంచి పేరుతో కోతలు విధిస్తున్న సర్కార్ సిబ్బంది వల్ల రైతులు ఆకాల వర్షానికి మరోమారు రోడ్డున పడ్డారు. వారం రోజుల్లో పూర్తిస్థాయిలో వరిధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యేవి. ఈ ఆకాల వర్షంతో గ్రామాలలో పంట పొలాల వద్ద గన్ని సంచిలో నింపిన వరిధాన్యం కుప్పలు పోసిన వరిధాన్యం, మక్కజొన్న కుప్పలు తడిసిపోయాయి. వీటిని కొనుగోలు చేయడానికి మళ్లి ఎన్ని నిబంధనలు పెడతారో.. ఎన్ని కోతలు పెడతారో.. అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డివిజన్‌లోని పలు మండలాలలో ఇంకా 5-10శాతం వరికోతలు కావల్సి ఉంది. ఎదిఏమైనప్పటికి రాష్ట్ర ప్రభుత్వం చేబుతున్న వరిధాన్యం కొనుగోలు మాటలకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న కొనుగోళ్ల తీరుకు ఎలాంటి పొంతన కనిపించడంలేదు. ఈ ఆకాల వర్షం భారీ నష్టాన్ని మిగిల్చింది.

కొనుగోళ్ల తీరుపై రైతుల అసంతృప్తి...: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో గత వారం రోజులుగా వరిధాన్యం కొనుగోలు కోసం పడిగాపులు కాస్తున్నామని, నిన్న పొద్దున గన్ని సంచులు ఇచ్చారని, ఇంత వరకు కాంటాలకు రాలేదని, వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన రాయిని శివారెడ్డి, జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామానికి చెందిన సుద్దాల రమేష్, బోగం సుగుణ అనే మహిళ రైతు, మొత్కులగూడెం గ్రామానికి చెందిన ఆకుల శంకర్, పొనగంటి మల్లయ్యలు ఐకెపి, సొసైటిల అధికారుల తీరుపై నిప్పులు చెరిగారు. సర్కార్ అక్కడ చెబుతున్నది ఒకటి.. ఇక్కడ వీళ్ల చేస్తున్నది ఒకటి రైతులు అంటే సర్కార్‌కు పట్టింపులేదు. ఎంతసేపు రైతుల సొమ్ము దోచుకుందాం అనే తపన తప్ప మరోకటి లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. తమ వరిధాన్యం వానకు కొట్టుకుపోయిందని, నింపిన బస్తాలు తడిసి పోయాయని వారు కన్నీరుమున్నీరు అయ్యారు.

**కమాలాపూర్‌లో కొనుగోళ్ల తీరుపై రోడ్డక్కెన రైతులు..:** హుజురాబాద్ నియోజకవర్గంలోని కమాలాపూర్ మండలం గూడురు గ్రామంలో ఐకెపి కేంద్రాల అధికారులు, సింగిల్‌విండో సొసైటీ అధికారుల తీరు వల్ల వడ్ల కొనుగోళ్లలో రోజులు గడుస్తున్న తమ ధాన్యాన్ని తరలించేందుకు ట్రాక్టర్ల కొరత, లారీల కొరత అంటూ అధికారులు చేస్తున్న జాప్యంపై మంగళవారం మధ్యాహ్నాం గూడురు, వరంగల్ ప్రధాన రహదారిపై రైతులు ఆందోళనకు దిగారు. ఇక్కడ చూసిన వరిధాన్యం కొనుగోళ్లలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

# రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఉచిత వైద్య సేవలు అందాలి

మొదటి పేజి తురువాయి..

ప్రభుత్వం మంజూరు చేసిన పల్లె,బస్తీ దవఖానాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్‌సెంటర్‌లు,త్వరగా పూర్తిచేసి నిర్దేశిత వైద్యసేవలను ప్రజలకు అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ఆర్థిక,వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు.మంగళవారం రాష్ట్ర ఆర్థిక,వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు రాష్ట్రస్థాయి వైద్య శాఖ ఉన్నత శాఖ అధికారులతో జిల్లాలలో ప్రజలకు అందుతున్న వైద్యసేవలపై హైదరబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక,వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలలో అనేమియా సమస్య పరిష్కరించేందుకు ప్రభుత్వం కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం అమలు చేస్తుందని,మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా 9 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేశామని,ప్రస్తుతం మిగిలిన 24 జిల్లాలకు విస్తరిస్తున్నామని మంత్రి అన్నారు.పుట్టబోయే బిడ్డల ఆరోగ్యం,తల్లి సంరక్షణ కోసం కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ ఉపయోగపడుతుందని,ప్రతి గర్భిణీ స్త్రీకి 2 సార్లు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ అందిస్తామని,రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సందర్భంగా కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం లాంచ్ చేయాలని మంత్రి తెలిపారు.ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 6.84 లక్షలమంది గర్భిణీ స్త్రీలు ఉంటారని,2వ ఎఎన్‌సి రిజిస్ట్రేషన్,3వ ఎఎన్‌సి రిజిస్ట్రేషన్ సమయంలో 2 సార్లు గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ ఇస్తామని,రాష్ట్రవ్యాప్తంగా 111 కేంద్రాలను గుర్తు చేశామని,అక్కడ న్యూట్రిషన్ కిట్ల పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని,దీనివల్ల అనేమియా సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా 2038 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్‌సెంటర్‌లను మంజూరు చేశామని 422 సబ్‌సెంటర్ నిర్మాణ పనులు పూర్తి చేశామని,మరో 177 పనులు చివరి దశలో ఉన్నాయని,610 నిర్మాణ పనులు వివిధ దశలో ఉన్నాయని అధికారులు వివరించారు.రాష్ట్రంలో 63 సబ్ సెంటర్ భవనాలకు భూ కేటాయింపులు జరగలేదని వీటిపై కలెక్టర్ శ్రద్ధ వహించి గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండే భూములను ఎంపిక చేసి,సబ్ సెంటర్లు కేటాయించాలని అన్నారు.వారం రోజుల్లో మరో రూ.400 కోట్లు నిధులు విడుదల చేస్తామని మంత్రి పేర్కొన్నారు.జిల్లాలకు నూతనంగా మంజూరు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలు,బస్తీ దవఖానాలు,పల్లె దవాఖానాలు,డయాగ్నోస్టిక్ హబ్ పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా 3208 పల్లె దవఖానాలు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని,వీటిలో ఇప్పటికే 2995 మైల్డ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లను నియమించామని,ప్రస్తుతం ఖాళీగా ఉన్న 211 పోస్టులను జిల్లా స్థాయిలో భర్తీ చేయాలని మంత్రి తెలిపారు.80 పనిదినాలులో రాష్ట్రవ్యాప్తంగా కోటిన్నర మంది ప్రజలకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా కంటి పరీక్షలను విజయవంతంగా నిర్వహించినందుకు మంత్రి కలెక్టర్లను వైద్య సిబ్బందిని అభినందించారు.రాష్ట్రంలో 1.5 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 21.4 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్,17.08 లక్షల మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ పంపిణీ చేశామని మంత్రి తెలిపారు.కంటి వెలుగులో లక్ష్యాన్ని పూర్తిచేసుకున్న 737 బృందాలలో స్టాఫ్ నర్స్‌లు,ఎఎన్ఎంలు,వైద్యాధికారులు ఆసుపత్రులలో విధులకు పంపాలని డాటా ఎంట్రీ ఆపరేటర్లు,ఆప్తొమాలజిస్టులను మిగిలి ఉన్న కంటి వెలుగు బృందాలకు అటాచ్ చేసి మరింత విస్తృతంగా ప్రజలకు పరీక్షలు నిర్వహించాలని మంత్రి సూచించారు.నిర్దేశించిన లక్ష్యం మేరకు సిపిఆర్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని మంత్రి సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా మరో 15 రోజుల పాటు తీవ్రమైన ఎండలు ఉంటాయని,ఎండల కారణంగా వడదెబ్బ బారిన ప్రజలు పడకుండా అవసరమైన సూచనలు సలహాలు అందజేయాలని,ఉపాధి హామీ కార్మికులు పనిచేసే సమయంలో అవసరమైన జాగ్రత్తలు పాటించాలని మంత్రి సూచించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాష మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్‌సెంటర్ నిర్మాణ పనులకు త్వరగా టెండర్ పూర్తి చేసి ప్రారంభిస్తామని,దవఖానాలు ప్రారంభించి ప్రజలకు సేవలు అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్‌లత,జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జిల్ల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ సెంటర్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజి తురువాయి..

మంగళవారం హైదరాబాద్ నుంచి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు రాష్ట్ర స్థాయి వైద య శాఖ ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లాలలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యానారాయణ ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలలో అనీమియా సమస్య పరిష్కరించేందుకు ప్రభుత్వం కెసిఆర్ న్యూట్రిషన్ పథకం అమలు చేస్తుందని, మొదటి దశలో రాష్ట్ర వా ్యప్తంగా 9 జిల్లాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేసామని, ప్రస్తుతం మిగిలిన 24 జిల్లాలకు విస్తరిస్తున్నామని మంత్రి అన్నారు. పుట్టబోయే బిడ్డల ఆరోగ్యం, తల్లి సంరక్షణ కోసం కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ ఉపయోగపడుతుందని, ప్రతి గర్భిణీ స్త్రీకి రెండు సార్లు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ అందిస్తామని, రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సందర్భంగా ఈ కిట్ పథకం లాంచ్ చేయాలని మంత్రి తెలిపారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 6.84లక్షల మంది గర్బిణులుంటారని, 2వ ఎఎన్‌సి రిజిస్ట్రేషన్, 3వ ఎఎన్‌సి రిజిస్ట్రేషన్ సమయంలో రెండు సార్లు గర్బిణీలకు న్యూటిషన్ కిట్ ఇస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా 111 కేంద్రాలను గుర్తించామని, అక్కడ న్యూట్రిషన్ కిట్ల పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, దీని వల్ల అనీమియా సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి తెలిపారు. రాష్టంలో 63 సబ్ సెంటర్ భవనాలకు భూ కేటాయింపులు జరగలేదని, వీటిపై కలెక్టర్లు శ్రద్ధ వహించి, గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండే భూములను ఎంపిక చేసి సబ్ సెంటర్లకు కేటాయించాలని, సబ్‌సెంటర్‌లలో నిర్మాణం కోసం ముందస్తుగా జిల్లా ప్రజా పరిషత్‌లకు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలకు నిధులను విడుదల చేశామని, వారం రోజులలో మరో 400 కోట్ల నిధులు విడుదల చేస్తామని మంత్రి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సబ్ సెంటర్ నిర్మాణ పనులకు నిధులు జడ్పిల వద్ద అందుబాటులో ఉన్నాయని, త్వరితగతిన షార్ట్ టెండర్ పిలిచి పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట డాక్టర్ కె.శ్రీధర్, సంబంధిత అధికారులున్నారు.

# రెచ్చిపోతున్న వీధి కుక్కలు

మొదటి పేజి తురువాయి..

జగిత్యాల జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి ఐదు మున్సిపాల్టిలతో, 18 మండలాలతో పాటు రెండు కొత్త మండలాలలో వీది కుక్కల బెడద ఎక్కువ కావడంతో పాటు పశువులు బర్రెలు, ఆవులపై గొర్రెలు, మేకలపై దాడులు చేసి గాయపరచడంతో అవి తీవ్ర గాయల పాలై మృతి చెందుతున్నాయి. అంతే కాకుండా రోడ్డు వెంట వెళ్ల తున్నా చిన్న పిల్లపై, పెద్ద మనుష్యులపై దాడి చేస్తు కరవడంతో తీవ్ర గాయలై చికిత్సలు చేయించుకోవడం జరుగుతుంది. అంతే కాకుండా రోడ్డు వెంట వెళ్ల తున్న ద్వీచక్ర,వాహనాలతో పాటు, పెద్ద వాహనాల వెంట పడి తరుముతున్నాయి. భారి వాహన దారులకు ప్రమాదాలు జరుగడం లేదు కాని ద్వీచక్రవాహన దారులను వెంబడించడంతో భయబ్రాంతులకు గురై వాహనం నుండి కింద పడి పోవడం కుక్కలు కింద పడ్డ వాహనదారులపై దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలౌతున్నారు. జగిత్యాల పట్టణంలోని బుకవాడ,పోచమ్మవాడ,అశోక్‌నగర్, అర్‌డిఓ కార్యాలయం వెనుకవైపు, కృష్ణనగర్, బైపాస్ రోడ్డు, అరవింద్ నగర్, సాయిబాబా గుడి, విద్యానగర్, హనుమాన్ వాడ, విజయపురి, గొవిందుపల్లే, బాలాజీటాకీస్, గాందినగర్, దరూర్‌క్యాంప్, కాపువాడ తదితర ప్రాంతాలలో వీది కుక్కలు రోడ్ల పై సంచరిస్తూ గుంపులుగా ఉంటూ దాడులు చేస్తున్నాయి. జగిత్యాల పట్టణంలోని 47,48వార్డు టిఆర్‌నగర్‌లో కుక్కల బెడద ఎక్కువ ఉండగా బుధవారం బాలుడిపై కుక్కలు దాడిచేసి తీవ్ర గాయాలు చేయగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.అంతే కాకుండా గత నెల రోజులనుండి ఈ కుక్కల దాడులలో అనేక పశువులు, గొర్రెలు, మేకలు మృత్యువాత పడ్డాయి. మనుష్యులపై దాడి చేయడంతో చికిత్స పొందుతున్నారు.జగిత్యాల పట్టణంలో వీధి కుక్కలు ఎక్కువ కావడంతో చిన్నారులు బయటకు రావడానికి భయపడుతున్నారు. వర్షాలు పడటం వాతావరణ పరిస్థితులతో పాటు కుక్కలు తినే ఆహారం కలుషితం కావడంతో వెట్టిలేస్తుంది.వర్షాలు పడినప్పుడు,చలికాలం, శుభకార్యాలలో వండిన మాసం,వ్యర్థ పదార్థాలు,రోడ్డు వెంట పడవేయగా కుక్కలు తింటాయి.అంతే కాకుండా చికెన్ సెంటర్లో కోడి పేగులు,తోలు,వ్యర్థ పదార్థాలు,రోడ్డు వెంట డ్రైనేజిలో వేయడంతో కుక్కలు అవి తినగా,డైజేషన్ కాక కడుపులో వేడిలో విషపూరితమై కుక్కలకు వెట్టిలేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.దీంతో కుక్కలు రోడ్ల వెంట వెళుతున్న చిన్నారులను, పెద్దలను, పశువులను, మేకలను కరిచి గాయపరుస్తున్నాయి.కుక్కల దాడులను అరికట్టడానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోని పలువురు పేర్కొంటున్నారు.

**పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్ చేయించాలి...** పెంపుడు కుక్కల యజమానులు సమయానుసారం పెంపుడు కుక్కలకు ర్యాబిష్ వ్యాది రాకుండా నట్టల మందులు,ఆంటీ ర్యాబిష్ వ్యాక్సినేషన్ క్రమం తప్పకుండా వేయించాలి.లేనిచో వెట్టి లేచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.రోగ నిరోధక శక్తి పెంపొందించడానికి వాక్సినేషన్ తప్పనిసరిగా వేయిస్తేనే ర్యాబిష్ వ్యాది రాకుండా ఉంటుంది.

**పట్టించుకోని జిల్లా అధికార యంత్రాంగం....** గత నెల పదిహేను రోజుల నుండి వీది కుక్కలు జిల్లా వ్యాప్తంగా పట్టణాల్లో, గ్రామాలలో చిన్నారులపై, మనుష్యులపై, పశువులపై, గొర్రెలపై, మేకలపై దాడులు చేస్తున్న వీది కుక్కలను కట్టడి చేయడం లేదు. అవి రెచ్చి పోయి ఇంకా ఎక్కువగా దాడులకు పాల్పడుతున్నాయి.అంతే కాకుండా పశు వైద్య శాఖ అందజేసే వ్యాక్సిన్ కుక్కలు కరిచిన పశువులకు, గొర్రెలకు,మేకలకు ప్రభుత్వ పరంగా 5 డోసులు ఇవ్వాలని బాదితులు కోరుతున్నారు. ఇప్పటికైన జిల్లా యంత్రాంగం, సంబందిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోని ఏలాంటి ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం జరుగక ముందే జగిత్యాల జిల్లాలోని వీది, పిచ్చి కుక్కలను దూర ప్రాంతాలకు తరిమివేయడమా లేదా ఆ కుక్కను శస్త్ర చికిత్సలు చేసి వాటి బెడద నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

### టిఆర్‌నగర్‌లో రూం ఏర్పాటు చేస్తున్నాం.. గోపాల కృష్ణమూర్తి జిల్లా పశువైద్య అధికారి



జిల్లాలో కుక్కల బెడద ఎక్కువ ఉన్న మాట వాస్తవమే వాటిని టిఆర్ నగర్‌లోని రూంకు తరలించి ఫ్యామిటీ ప్లానింగ్ ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు.కుక్కలకు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయడానికి ఏజెన్సీలను ఆహ్వానించి వారికి అప్పజెప్పడం జరుగుతుందన్నారు.కుక్కలు వర్షంలో తడిస్తే వెట్టి(రాబిష్) వ్యాపిస్తుందని,ఆ పరిస్థితులలో మనుషులను,పశువులను కరిస్తే వారికి కూడా వెట్టి లేస్తుందని మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకొని పశువైద్య శాఖకు సూచనలు చేస్తే పశువైద్య సిబ్బందితో చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఫ్యామిలీ ప్లానింగ్ చేయడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు.

### టిఆర్‌నగర్‌లో నెల పదిహేను రోజులలో రూమ్ పూర్తి చేస్తాం బోనగిరి నరేష్,ఇంచార్జీ మున్సిపల్ కమీషనర్,జగిత్యాల



కుక్కల బెడద అరికట్టడానికి ఇప్పటికే రెండు సార్లు అడిషనల్ కలెక్టర్ మకరందం సమావేశం ఏర్పాటు చేశారని,టిఆర్‌నగర్లో నిర్మిస్తున్న రూమ్‌ను నెల పదిహేను రోజులలో పూర్తిచేసి టెండర్ ద్వారా ఏజెన్సీలను ఆహ్వానించి,కుక్కలను టిఆర్‌నగర్‌కు తరలించి ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించి,కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడుతామన్నారు.

## జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్‌గా సురేందర్‌రెడ్డి నియామాకం

మంథని - ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్‌గా రైతు బిడ్డ ముస్కుల సురేందర్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అద్యక్షుడు అన్వేష్‌రెడ్డి నియమించగా మంగళవారం ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నియామాక పత్రాన్ని అందించారు. కిసాన్‌సెల్ చైర్మన్‌గా గత కొద్ది రోజుల క్రితమే సురేందర్‌రెడ్డి నియామాకం కాగా ఏఐసిసి కార్యదర్శి శ్రీదర్‌బాబు ఆయనకు నియామాక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీదర్‌బాబు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెలుతూ వాటి పరిష్కారానికి కృషిచేయాలన్నారు. రానున్నది ఎన్నికల సమయం కావటంతో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో రైతులను ఏకం చేస్తూ వారికి అండగా ఉండేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కుడుదుల వెంకన్న, భండారి ప్రసాద్, పర్స వేన మోహన్, ఎరుకల ప్రవీణ్, వేల్పుల రాజు, గుండేటి రాజశేఖర్, గొల్లపల్లి శ్రీనివాస్, మెగిలి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మంథనిలో విగ్రహావిష్కరణ

మంథని రూరల్ - ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీరామారావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 25న మంథనిలో ఎన్టీరామారావు విగ్రహాన్ని అవిష్కరించనున్నట్లు మంథని నియోజకవర్గం ఇంఛార్జీ మాదాడి శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మెండె రాజయ్య తెలిపారు. ఈనెల 25 గురువారం బొక్కలవాగు వంతెనపైన ఈ విగ్రహావిష్కరణ జరుగుతుందని వారు తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని స్తాపించి ఎంతోమంది యువతీ యువకులకు రాజకీయంగా అనేక పదవులు కల్పించటంతో పాటు గ్రామాల్లోని పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దుచేయటం మండల వ్యవస్థను తీసుకవచ్చిన మహానుభావుడని వారు అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఈ విగ్రహావిష్కరణకు అన్ని రాజకీయపార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ముఖ్యమంత్రి సానుకూల దృక్పంథంపై జిపిఎస్ హర్షం

మంథని రూరల్ - ప్రభాతవార్త

జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్దీకరించటానికి సానుకూలత వ్యక్తం చేయటంతో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఎంపిపి కొండ శంకర్, ఎంపిడివో రమేశ్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ జూనియర్ పంచాయితీ కార్యదర్శులను పర్మినెంట్ చేయటానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో పాటు పంచాయితీ రాజ్ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాను ఆదేశించటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి స్వరూప్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు ఆకుల కిరణ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# మంథని నుండి ఖానాపూర్ వరకు బిటిరోడ్డు పనులకు శంకుస్థాపన

మంథని రూరల్- ప్రభాతవార్త



మంథని పట్టణంలోని బన్నెచెరువు నుండి ఖానాపూర్ గ్రామ వాగు వరకు రూ.1.50కోట్లతో నిర్మాణం చేసే బిటి రోడ్డు పనులకు మంగళవారం జడ్పీ చైర్మన్ పుట్ట మధు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రాంతానికి చెందిన అనేక మంది రైతులు ఈ రహాదారి వెంట నడుచుకుంటు వెలుతూ వ్యవసాయపనులు చేసుకుంటారని వర్షాకాలంలో వారు అనేక ఇబ ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. వారికి ఇకనుండి ఏలాంటి ఇబ ్బందులు రాకుండా ఉండటానికి బిటి రోడ్డును ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా మంథని పట్టణంలోని పోచమ్మవాడ నుండి గోదావరినది వరకు అదేవిదంగా మండలంలోని దర్మారం గ్రామంలోరైతులు ఇబ్బందులు పడకుండా వాగుపైన వంతెన నిర్మాణ పనులకు శంకుస్తాపన చేయటం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మంథని ప్రాంతం అన్నివిధాలుగా అభివృద్ది చెందిందని పట్టణంలో అన్ని వార్డుల్లో రోడ్లను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనులపైన ప్రజల్లో చర్చజరగాలన్నారు. త ్వరలో ఎల్‌మడుగు వరకు పూర్తిస్థాయిలో రహాదారి నిర్మాణం చేసే భాద్యత తనదేనన్నారు. ఎన్నో ఏండ్ల నుండి ఎదురు చూస్తున్న ప్రజల ఆకాంక్ష నేడు నేరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామార్శించిన జడ్పీ చైర్మన్

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని రచ్చపల్లి గ్రామంలో ఇటీవల ఆనారోగ్యంతో మరణించిన కనవేన సాయమ్మ కుటుంబాన్ని మంగళవారం జడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామార్శించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన జనగామ అరుణజ్యోతి, కనవేన గోపిలు ఇటీవల వైద్యచికిత్సపొంది ఇంట్లో విశ్రాంతితీసుకుంటుండగా వారిని పరామార్శించారు. ఆయన వెంట సర్పంచ్ కనవేన శ్రీనివాస్‌తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన చల్లా

మంథని రూరల్ - ప్రభావార్త

మంథని మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన మదికట్ల నారాయణ ఇటీవల ఆనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి మంగళవారం పరామార్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన మాదరి సతీష్ కుటుంబాన్ని పరామార్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు రాపాక యశ్వంత్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయన వైద్య ఖర్చుల కోసం రాపాక మదూకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలువిరిగి ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా వారిని పరామార్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం, ఎంపిటిసి పెండ్లి చైతన్య ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లయ్య, కాటారం మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్యతో పాటు బిఆర్ఎస్ నాయకులు రమేశ్, వేణు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాలు వచ్చేశాయి

**ఈ నెల 31వ తేదీలోగా విద్యార్థులు ప్రవేశాలు పొందాలి**

**ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్‌లో గల మోడల్ స్కూల్ 6వ తరగతిలో 2023-24 విద్యా సంవత్సర ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాల ఎంపిక జాబితాను బుధవారం రోజున మోడల్ స్కూల్లో నోటీస్ బోర్డుపైన అందుబాటులో ఉంచడం జరుగుతుందని ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్ మంగళవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ ఎంపిక కాబడిన విద్యార్థులు టీసీ, స్టడీ, కులం, ఆదాయం, లోకల్ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో బాటు 8పాస్ పోర్టు సైజ్ ఫోటోలతో బాటు ఆధార్ జిరాక్స్ అందజేసి అడ్మిషన్ ఈనెల 24 నుండి 31వ తేదీలోగా పొందాలని, ఇంకా పూర్తి వివరాల కోసం 24వ తేదీ బుధవారం నుండి, ఉదయం 10గంటల నుండి మద్యాహ్నం 3గంటల వరకు ప్రతి రోజు మోడల్ స్కూల్లో సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే 7వ తరతగతి నుండి 10వ తరగతి వరకు ప్రవేశ పరీక్ష రాసి, ఎంపిక కాబడిన వారిని ఆయా తరగతుల్లో ఏర్పడే ఖాళీల ఆధారంగా విద్యార్థులకు నేరుగా మోడల్ స్కూల్ నుండి ఫోన్ చేసి తీసుకుంటాం అని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలుపుతున్నారు.

## తరుగుపేరుతో రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం

రాయికల్, ప్రభాతవార్త

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఎన్నో కష్టాల కోర్చి కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే తరుగుపేరుతో ప్రభుత్వం మిల్లర్లతో చేతుల కలిపి రైతులను మోసం చేస్తున్నారని బీజేపీ నియోజకవర్గ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్ర సందర్శించగా పది మంది రైతులకు సంబంధించిన ధాన్యం తుర్పార పట్టి ఎఈఓ సర్టిపై చేసి పంపిన ధాన్యాన్ని మిల్లరు బస్తాకు రెండు కిలోల కటింగ్‌కు ఒప్పుకుంటేనే దించుకుంటామని రైతులను బెదిరిస్తున్నటువంటి పరిస్థితి దాపురించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్‌రెడ్డి, జలేందర్‌రెడ్డి, మల్లన్న, రామ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, వామన్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజు, అఖిల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్ సత్తా చాటిన కోరుట్ల మండల విద్యార్థి



శివమారుతికి అభినందనల వెల్లువ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు శివమారుతిరెడ్డి మంగళవారం ప్రకటించిన సివిల్స్‌లో సత్తా చాటి ఆల్ ఇండియా యూపీఎస్సీలో 132వ ర్యాంక్ సాధించారు. తన తండ్రి ఏనుగు అంజిరెడ్డి మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు పనిచేస్తుండగా, తల్లి పుష్పలత తన కున్న భూమిలో వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నారు. శివమారుతిరెడ్డి సివిల్స్ రాణించాలని మొదటి సారి విఫలమైనా రెండవ సాయి ఆల్ ఇండియా స్థాయిలో 132వ ర్యాంక్ సాధించడంతో అటు తల్లిదండ్రులతో పాటూ గ్రామస్థులు టపాసులు కాల్చి, కేక్‌కట్ చేసి సంబురాలు నిర్వహించారు.

శివకుమార్‌కు ఎమ్మెల్యే అభినందన

సివిల్స్ సత్తా చాటి ఆల్ ఇండియా యూపీఎస్ఈలో 132వ ర్యాంక్ సాధించిన ఏనుగు శివమారుతిరెడ్డిని మల్లాపూర్ మండల పర్యటన ఉన్న ఎమెమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అభినందించారు. కోరుట్ల నియోజకవర్గంలో నుండి మరో యువకుడు ఐఏఎస్ కావడం గర్వకారమణమన్నారు. భవిష్యత్‌లో మరింత మంది యువకులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమెమ్మెల్యే ఆకాంక్షించారు. సివిల్స్‌లో ర్యాంక్ సాధించిన శివమారుతిరెడ్డిని అలాగే రైతు నాయకుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి అభినందనలు తెలిపారు. అలాగే కోరుట్ల నియోజకవర్గ బీజేపీ నాయకులు సురభి నవీన్‌కుమార్ అభినందించి, ప్రతి ఒక్క విద్యార్థి పట్టుదలతో చదివితే మంచి ఫలితాలు రావడం ఖాయమన్నారు. రానున్న పోటీ పరీక్ష ఫలితాల్లో ఫలితాల్లో కూడా కోరుట్ల నియోజకవర్గ యువత మంచి ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# భయమెరుగని పాత్రికేయుడు సామ లింగమూర్తి కి ఘన నివాళులు

**-- నిరుపేద జర్నలిస్ట్ కుటుంబాన్ని ఆదుకోండి**

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన దిశ విలేకరి సామ లింగమూర్తి ఇటీవల గుండెపోటుతో మరణించారు. మంగళవారం ఓదెల ప్రెస్ క్లబ్ కార్యవర్గం పోత్కపల్లి లోని కార్యాలయంలో సమావేశమై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా పలువురు విలేకరులు మాటా ్లడుతూ..... లింగమూర్తి తమకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన భయం ఎరుగని పాత్రికేయుడని, మండలంలో పలు ప్రజా సమస్యలను, అధికారుల అవినీతి, బాధ్యత రాహిత్యాన్ని అనేక సందర్భాల్లో వార్త రూపంలో ప్రచురించి ప్రజల మన్నలను పొందాడని వారు కొనియాడారు. ఆయన ఆకస్మిక మరణం స్థానిక ప్రజలకు సైతం తీరని లోటని



ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ జీవితాన్ని సైతం పణంగా పెట్టి రెండున్నర దశాబ్దాల కాలం పాటు జర్నలిస్ట్‌గా వృత్తిని నిర్వహిస్తూ, నిస్వార్థంగా ప్రజా సమస్యలపై పనిచేస్తూ అత్యంత పేదరికంలో ఆయన కుటుంబ జీవనం కొనసాగిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆయన మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రభుత్వం తగు సాయాన్ని అందజేసి లింగమూర్తి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రెస్ క్లబ్ కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అంతిమ క్షణం వరకు వృత్తి నిబద్ధతతో పనిచేస్తూ స్థానిక ప్రజల సమస్య సాధన కోసం పోరాడిన ఆయనకు నివాళులు అర్పించమే కాకుండా, ఆయన నిరుపేద కుటుంబానికి సైతం స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆత్మీయులు, అధికారులు అందరూ అండగా నిలిచి సహయ సహకారాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఇరుకుల్ల వీరేశం, కార్యదర్శి పరిపాటి దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగ మహేష్, ఉపాధ్యక్షులు మహమ్మద్ షబ్బీర్, కోశాధికారి బండారి వినోద్, సలహదారులు పని సుదర్శన్, మారం తిరుపతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు అంబాల కుమార్, క్యాతం రమేష్ రమేష్, సల్పాల ప్రశాంత్, తాళ్ళపల్లి రాజేందర్, కుమార్ లు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాల పోరాటంలో ఎమ్మెల్యే స్పందించాలి

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని సంగెం రోడ్డుకు పూలే అంబేద్కర్ నగరంలో గత 44రోజులుగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో శాంతియుతంగా ఇండ్ల పోరాటం చేస్తున్నామని, ఈ పోరాటంలో కోరుట్ల ఎమెమ్మెల్యే స్పందించి తమకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ అన్నారు. ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ స్థానిక బస్టాండ్ నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి, ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేస్తున్న వారిపై పోలీసులు, రెవెన్యూ సిబ్బంది తప్పుడు కేసులు బనాయిస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రతి రోజు పట్టణంలో దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలు ఇంటి స్థలాల కోసం గుడిసెలు వేసుకొని పోరాటం చేస్తున్నారని, స్థలాల కోసం ప్రాణ త్యాగాలకైన వెనుకాడబోమన్నారు. కొంత మంది బ్రోకర్లు



పోరాటం అనచడానికి కుట్రలు చేస్తున్నారని, పోరాటం చేస్తున్న మహిళలపై దు ష్ప్రచారం చేస్తూ అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా తిరుపతినాయక్, పట్టణ కన్వీనర్ ఎల్ల పోశన్న, కన్వీనర్ గుమ్మడి రమేష్, సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన, నాయకులు రజియా సుల్తానా, నాగరాజు, శంకర్, అర్జున్, శివ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుడు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మండల వార్త విలేకరి మిడిదొడ్డి పరశురామ్ తల్లి లక్ష్మి నర్సమ్మ (87) గురువారం మృతి చెందింది. తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు హుస్సేన్, సీనియర్ నాయకుడు గంగాడి రాజిరెడ్డి, జయపాల్ రెడ్డి, నేతలు పైడి కుమార్, మండల రాజయ్యలు మృతురాలి కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# సీనియర్ జర్నలిస్ట్ లింగమూర్తి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సామ లింగమూర్తి ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి పరామర్శించి వారిని ఓదార్చి వారికి మనోధైర్యం నింపారు. వారి వెంట మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీ కన్నం అంజన్న, కౌశిక హరి, కేశవరావు జ్యోతిబాస్, రంజీత్ రెడ్డి, తాజుపుల్ల సదయ్య, పుల్లూరి పృథ్వీరాజ్, రాజు, అనిల్ రావు, కుక్కల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




# భారత రాజ్యాంగ గ్రంధాన్ని ప్రతి పౌరుడికి ఉచితంగా అందజేయాలని ధర్నా

వీణవంక, ప్రభాత వార్త:



భారత రాజ్యాంగ గ్రంధ ప్రతులను దేశంలోని పౌరులందరికి ఉచితంగా అందజేయాలని మంగళవారం వీణవంక మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఈ పార్టీ నేతలు మాట్లాడుతూ.... దేశం రాజ్యాంగంతోనే కొనసాగుతుందని, దీని పై 90 శాతం ప్రజలకు అవగాహన లేకపోవడంతోనే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విఫలమైందని, అందుకోసం రాజ్యాంగ గ్రంథ పత్రులను పంపిణీ చేయాలని తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసిన స్పందించక పోవడంతో ఈ ధర్నాకు పూనుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యుడు శ్రీకాంత్, మండల ప్రచార కమిటి సభ్యులు సదానందం, రాజేంద్ర ప్రసాద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వార్షికోత్సవ సభకు భారీగా తరలి రావాలి

శంకరపట్నం, ప్రభాత వార్త:



చాకలి ఎస్సీ సాధన సమితి 6వ వార్షికోత్సవ బహిరంగ సభకు కుల బాంధవులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ కొమురయ్య రజక పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కొమురయ్య మాట్లాడుతూ.... ఒకే లక్ష్యంగా ముందుకు సాగుతున్న చాకలి ఎస్సీ సాధన సమితి 6 వ వార్షికోత్సవ బహిరంగ సభ ఈనెల 28న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన వేదికలో వార్షికోత్సవ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభకు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు కొత్తకొండ శ్రీ లక్ష్మి, ఇతర రజక సామాజిక వేత్తలు, మేధావులు, విద్యావేత్తలు, సంఘం నాయకులు హాజరవుతారని రాష్ట్ర నలుమూలల నుండి రజక కుల బంధువులు అధిక సంఖ్యలో హాజరై వార్షికోత్సవం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అనధికార లే-అవుట్ల ప్లాట్ల హద్దుల తొలగింపు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని హాజిపుర ఏరియాలోని సర్వే నెంబర్ 326, 327లలో గల సుమారు 4ఎకరాల భూమిలో అక్రమంగా ఏర్పాటు చేసిన అనధికార లే-అవుట్ల ప్లాట్ల హద్దు రాళ్లను తొలగించారు. మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో టీపీఎస్ఆర్ రమ్య, మున్సిపల్ సిబ్బంది హద్దు రాళ్లను తీసివేని, భూమిని చదును చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొన్న, అమ్మినా మున్సిపల్ చట్ట విరుద్ధమని, అట్టి భూమిలో మున్సిపల్ నుండి ఎలాంటి వసతులు కల్పించబడవన్నారు. పట్టణ ప్రజలు పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.

# నకిలీ విత్తనాలు అమ్మడం చట్టవిరుద్ధం

పాలకుర్తి, ప్రభాతవార్త.

నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరంగా చర్యలు తీసుకొని, తగిన విధంగా కేసులు నమోదు చేస్తామని టాస్క్‌ఫోర్స్ అధికారులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఎరువులు, విత్తనాలు అమ్మే షాపులను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీ చేశారు. రైతులకు నకిలీ విత్తనాలు అమ్మడం నేరమని, రైతులను ఏ విధంగా కూడా విత్తనాల పేరుతో మోసం చేసినట్లయితే తగిన చర్యలుంటాయని టాస్క్‌ఫోర్స్ అధికారులు యాజమానులను హెచ్చరించారు. నకిలీ విత్తనాల అమ్మకాలపై ఎలాంటి సమాచారం ఉన్న అందించాలని టాస్క్‌ఫోర్స్ అధికారులు రైతులకు సూచించారు.

# జగిత్యాల వార్త

# స్వచ్ఛ్ ఈ సేవా కేంద్రాలకై దరఖాస్తు చేసుకోండి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆన్లైన్ సర్వీసులను అందించడానికి స్వఛ్ ఈ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఈ సేవ సీఈవో శ్రీధర్ తెలిపారు. మంగళవారం జగిత్యాల ప్రెస్క్లబ్‌లో ప్రకటన విడుదల చేశారు. స్వఛ్ ఈ సేవా కేంద్రాల నుండి ఆన్‌లైన్ ద్వారా వివిధ రకాల బిల్లుల చెల్లింపులతో పాటు బస్సు, విమానాల టిక్కెట్ల బుకింగ్స్, కొత్తపాన్ కార్డులు సవరణలు, అదే విధంగా వివిధ రకాల టెలికాం, పోస్ట్ పేయిడ్, ప్రీపేయిడ్ రీచార్జులు అన్ని బ్యాంకులు డబ్బు



విత్‌డ్రాలు, ఆధార్ ఆధారిత పనులు, వినియోగ దారులకు మైక్రో ఏటిఎమ్ సేవలు, డేటా కార్డులు, ల్యాండ్ లైన్ బిల్లులు, డిటిహెచ్, భీమా, డిజిటల్ సిగ్నేచర్, జిఎస్టీ రిజిస్ట్రేషన్, ఫాస్ట్ ట్యాగ్ తదితర ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. నిరుద్యోగ యువతి యువకులు ఆన్‌లైన్ సేవలు అందిస్తూ స్వయం ఉపాధి పొందవచ్చునన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబిసి మైనారీ లతో పాటు ఆర్థికంగా వెనుకబడ్డ అభ్యర్థులు, వికలాంగులు, పదవి విరమణ చేసిన ఉద్యోగులు, మహిళలు ఆన్లైన్‌లో ధరఖాస్తు చేసుకో వచ్చన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజుతో 33 శాతం ప్రత్యేక రాయితీ వుంటుందన్నారు. ఆసక్తి కలిగిన నిరు ద్యోగులు స్వఛ్ ఈ సేవా కేంద్రాలకై ధరఖాస్తు చేయాలనుకునేవారు ఆన్‌లైన్‌లో సంబంధిత వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసు కోవాలని సీఈవో శ్రీధర్ కోరారు.

## సిసి కెమెరాలు స్పాన్సర్ చేసిన జబర్దస్త్ ముక్కు అవినాష్

### ప్రారంభించిన గొల్లపల్లి ఎస్సై దత్తాద్రి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామ పంచాయతీ



ఆవరణలో సిసి కెమెరాలను గొల్లపల్లి ఎస్సై దత్తాద్రి మంగళవారం ప్రారంభించారు. కాగా సిసి కెమెరాలను జబర్దస్త్ ముక్కు అవినాష్ స్పాన్సర్ చేసిన విషయం తెలిసిందే. ఇంతకుముందు కూడా సరస్వతి దేవి ఆలయ నిర్మాణానికి అవినాష్ తనవంతుగా రూ.13,116/- విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఎస్సై దత్తాద్రి మాట్లాడుతూ గ్రామ పరిరక్షణ కోసం అవినాష్ తనవంతుగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసి తన ఔన్నత్యాన్ని చాటుకున్నారన్నారు. అవినాష్ లాగే యువత ముందుకు వచ్చి గ్రామాభివృద్ధికై తమవంత సహకారం అందించాలని ఈ సందర్భంగా ఎస్సై దత్తాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాగం శంకరయ్య, ఎంపిటిసి సింగిరెడ్డి మధూకర్ రెడ్డి, ఉపసర్పంచ్ వొడ్నాల అంజయ్య, రైతు సమన్వయ సమితి సభ్యుడు ఒరుగంటి అశోక్‌రావు, కాళ్ల లక్ష్మిరాజం-మల్లవ్వ, కాళ్ల రాజయ్య, జబర్దస్ ముక్కు అవినాష్, చంద్రశేఖర్, అజయ్, పాల్గొన్నారు.

## ధర్మారంలో వైభవోపేతంగా జోగు కార్యక్రమం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని ధర్మారం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జోగు కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోగు కార్యక్రమం ఉపాధ్యక్షులు పైడిపల్లి అయోధ్య సునీత దంపతుల ఇంటి వద్ద నుండి అధ్యక్షులు పైడిపల్లి ఆనందం డైరెక్టర్ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ మేరకు లంద వారి ఇంటికి వెళ్ళి జోగు ప్రారంభించి, గౌడ కులస్థుల గడప గడపకు వెళ్ళి జోగు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ..... మా గౌడ కులస్థుల ఇలవేల్పు మాతకు ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వీరన్న, డైరెక్టర్లు బుర్ర సంపత్ గౌడ్, పైడిపల్లి మల్లిఖార్జున్, పొన్నం వెంకట్ రమణ, బొంగోని శ్రీనివాస్, మంద ఎల్లయ్య, గుర్రపు తిరుపతి, పైడిపల్లి పెద్ద భీమన్న, కులస్థులు పైడిపల్లి అంజన్న, పైడిపతి తిరుపతి గౌడ్, గట్టు సదయ్య, బొంగోని సదానందం పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణంలో ఓ వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాళ్ళోకి వెళితే..పట్టణంలోని వెంపేట్‌రోడ్‌లోని ఓ ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో కాలనీవాసులు పోలీసులకు సమాచారం అందించగా అక్కడికి చేరుకున్న మెట్‌పల్లి ఎస్సై శ్యామ్‌రాజ్ పోలీస్ సిబ్బందితో ఇంటి తలుపులు తెరిచి చూడగా...ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. కాగా మృతుడు జిన్నా శంకర్(55) గా గుర్తించారు. మృతి చెందిన శంకర్ అనుమాన స్పద మృతిపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఓదార్చే మాటల కన్నా సహాయం చేసే చేతులే మిన్నా

జగిత్యాల,ప్రభాతవార్త :



శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కీ.శే. ముదిగొండ శ్రీనివాస్-ముదిగొండ లావణ్య దంపతుల ప్రథమ పుత్రిక రోషిని(శ్రావణి) వివాహం సందర్భంగా సేవా సమితి వారు రూ.10 వేలు పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్, కస్తూరి శశిధర్, గీతా స్కిల్ హౌజ్ వారి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించారు. పెండ్లి కూతురుకు పట్టు చీరను గీతా సిల్క్ హౌజ్ అధినేత కీ.శే కస్తూరి జగదీశ్వర్ జ్ఞాపకార్థం వారి కుమారుడు కస్తూరి శశిధర్ పెండ్లి చీరను అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కాండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కొక్కుల సుదర్శన్, సంగీత శ్రీనివాస్, కొమాకుల సుదర్శనం, వేముల శంకర్, జోగ మల్లేషం పాల్గొన్నారు.

## సైకిల్ ప్రయాణంతో ఆరోగ్య వంతమైన జీవితం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ఖానాపూర్ పట్టణానికి చెందిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు, రాష్ట్రపతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వాల్గొట్ కిషన్ మంగళవారం ఖానాపూర్ నుండి మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామం వరకు సైకిల్‌పై ప్రయాణించి(తొక్కుకుంటూ) వచ్చి సైకిల్ ప్రయాణం వలన కలిగే ప్రయోజనాలను గ్రామస్థులకు వివరించారు. ఈమేరకు వాల్గొట్ కిషన్ మాట్లాడుతూ సైకిల్ తొక్కడం వలన మనిషికి షుగర్, రక్త పోటు, ఉభకాయం రాదని, రోజురోజుకు తరిగిపోతున్న పెట్రోల్ నిల్వలను కాపాడుకోవచ్చని, సైక్లిష్టలకు ఎలాంటి ఫైన్‌లు ఉండవని తెలిపారు. అలాగే వాతవారణ కాలుష్యం ఉండదని సైకిల్ ప్రయాణంతో ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్గొండ మాజీ ఎంపిటిసి బలరాంనాయక్, వాల్గొండ విడిసి సభ్యులు సబ్బని గంగారాం, బొర్ర రవి, గ్రామస్థులు క్యాతం వెంకట్‌రెడ్డి, సోమ రాజరెడ్డి, కుమ్మరి మల్లేస్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సెస్టోబాల్ పోటీలకు మన జగిత్యాల పిటీలు ఎంపిక

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :




అంతర్జాతీయ సెస్టోబాల్ టోర్న మెంట్‌కు తెలంగాణకు చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపికై పాల్గొంటున్నారు. బెంగుళూ రులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నార్త్ ఇట్టి పోటీలు 21 నుంచి నాలుగు రోజులు పాటు జరుగుతున్నాయి. పాశం ఓదేలు యాదవ్, కటకం సత్య నారాయణలు రెఫరీలు నిర్వహి స్తున్నారు. తెలంగాణ నుండి మన జగిత్యాల విద్యానగర్‌కు చెందిన రక్షిత, అంతర్గాం గ్రామానికి చెందిన భీమేష్, దేశ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు రాష్ట్ర సెస్టోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల దామోదర్‌రావు తెలిపారు. వీరి ఎంపిక పట్ల టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యాక్షులు ఐలి శ్రీనివాస్, ట్రస్మా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్బు కేశవరెడ్డి, టంగుటూరి రాజయ్య, రవికాంత్, స్రవంతి హర్షం వ్యక్తం చేశారు.

## చదువుతో భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవచ్చు

- మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



చదువుతో విద్యార్థులు తమ భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవచ్చని మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ తెలిపారు. మంగళవారం పట్టణంలోని మనోహర్ గార్డెన్స్‌లో జ్ఞానోదయ డిగ్రీ, పిజి కళాశాల ఆధ్వర్యంలో డిగ్రీ ప్రథమ, ద్వితీయ విద్యార్థులు తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమంను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ, ఎస్సై శ్యామరాజ్‌లు హాజరయ్యారు. ఈమేరకు మెట్‌పల్లి సిఐ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులతో ముందుకు సాగాలని చదువుతో ఏదైనా సాధించవచ్చని ఉన్నతమైన జీవితం పొందాలంటే విద్యార్థులు యుక్త వయసులో ఆడుతూ పాడుతూ ప్రణాలికబద్ధంగా చదువుకోవాలని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. వివేకవంతమైన మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని మంచి చదువులు చదివి ఉద్యోగాల మీద పట్టు సాదించి భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. మీ భవిష్యత్ మీ చేతుల్లో ఉందని చెడుమార్గాల వైపు మనసును మళ్లించకుండా మంచి మార్గంను ఎంచుకోవాలని తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేసి రాబోయే తరానికి ఆదర్శప్రాయంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, కళాశాల చైర్మెన్ మహాజన్ నర్సింలు, డైరెక్టర్స్ వేణు, కమలాకర్, మహేంధర్, శివకుమార్, ప్రిన్సిపాల్ కెవి. సంతోష్, ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# పిల్లలకు బాలామృతం ప్లస్ అందించాలి

**- అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**

*గంగాధర ప్రభాతవార్త:*

పిల్లలు లోప పోషన సమస్యలు ఎదుర్కోకుండా బాలమృతం ప్లస్‌ను అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. మంగళవారం గంగాధర మండలం గర్శకుర్తి సెక్టార్ పరిధిలో గట్టుబుత్కూర్ 1,2,3 అంగన్‌వాడి కేంద్రాల్లో నిర్వహించే పిల్లల పెరుగుదల పర్యవేక్షణ రోజు కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్ ముఖ్య అథితిగా హజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, పిల్లల యొక్క బరువులు ఆహారపు అలవాట్లు (పోషకాహారం) వ్యక్తగత



పరిశుభ్రతల గురించి వివరించారు. లోప పోషణతో బాదపడుతున్న పిల్లల వివరాలు వారి తల్లులను అడిగి తెల్సుకున్నారు. బాలామృతం ప్లస్ పిల్లలకు ఇస్తున్నారా అని అడిగి తెల్సుకున్నారు. బాలమృతం ప్లస్ యొక్క విశిష్టత గురించి తెలిపారు. మహిళలు పాటించాల్సిన ఆరోగ్య సూత్రాల గురించి హెల్త్ డైరి యాప్ అందరూ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్‌లో గర్భిణి బాలింతలు కిషోర్ బాలికలు తీసుకోవల్సిన జాగ్రత్తలు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంకణాల విజేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ శైలజ శ్రీకాంత్, డిడబ్ల్యూఒ సంధ్యారాణి, డిపిఒ వీర బుచ్చయ్య, డిఆర్‌డిఒ శ్రీలత, వైస్ ఎంపిపి కంకణాల రాజగోపాల్‌రెడ్డి, ఎంపిడిఒ రాజీవ్ మల్హోత్ర, ఎంఇఒ, హెల్త్ ఆఫీసర్ ఏపిఎం పవన్ ఇతర సిబ్బందిపాల్గోన్నారు.

## కరీంనగర్ జిల్లా బిజేపి నూతన కార్యవర్గ సభ్యులుగా శ్రీపతి చంద్రశేఖర్

*గంగాధర ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గర్శకుర్తి గ్రామానికి చెందిన సినయర్ బిజేపి నాయకులు శ్రీపతి చంద్రశేఖర్‌ను జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ జిల్లా బిజేపి అద్యక్షులు గంగాడి కృష్ణారెడ్డిఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ బిజేపి పార్టీ బలోపేతం కోసం అదేవిధంగా బిజేపి పార్టీని ప్రజలకు చేరువ చేయండి,కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడం కోసం కష్టపడి పని చేస్తానని అన్నారు. ఎన్నికకు సహకరించిన కరీంనగర్ ఎంపి తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్‌కుమార్‌కు, మాజీ మంత్రి సుద్దాల దేవయ్యకు, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభక్క గాలన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్‌రావు, చొప్పదండి అసెంబ్లి కన్వీనర్ పేరుక శ్రావణ్‌కుమార్, కోల అశోక్, మండల కార్యదర్శిలకు ధన్యవాదాలు తెలిపారు.

## జమ్మికుంటలో సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



సోమవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ ప్రారంభించిన నేపథ్యంలో మంగళవారం జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యక్రమంలో సిఎం కేసీఆర్ చిత్రపటానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సిఎం కేసీఆర్ మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జమ్మికుంట మండల జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గుడి మనోహార్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్, మధు, సుమలత, శివ, రంజని, సంతోష్, సందీప్ రాజు, ఐలోని, శ్రీనివాస్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

*గంగాధర ప్రభాతవార్త:*



మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ స్వగృమంలో ఆరు మండలాల ఎమ్మార్వోలు, ఎంపిడిఒలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు షెడ్యూల్‌లో ఉన్న విధంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం మిడి డైరి ఫాం యూనిట్ల గురించి చర్చించారు. 58,59 జిఒను పకడ్బందిగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల ఎంపిడిఒలు పాల్గోన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ జడ్‌పిటిసి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*




జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ భోగం సుగుణ తండ్రి జక్కే రాజయ్య ( మాజీ వార్డు మెంబర్ ) మృతి చెందగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం మృతుని పార్ధీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి. శ్రీనివాస్, కౌన్సిలర్లు శ్రీపతి నరేష్, పాతకాల రమేష్, గాజుల భాస్కర్, మేడిపల్లి రవీందర్, మేనేజర్ భూపాల్ రెడ్డి, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని 19వ వార్డులో వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో పేద ప్రజల కళ్ళల్లో వెలుగులు నింపుతున్నారని ఆయన అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శ్రీనివాస్, దేశిని సదానందం, ఎలగందుల శ్రీహరి, డాక్టర్స్ సన జవేరియా, సందీప్, రత్నాకర్, శంకర్ రెడ్డి, ఏఎన్ఎం వాణిశ్రీ, కవిత, ఆశ వర్కర్లు, సిఎల్‌ఆర్‌పి మంజుల, ఆర్‌పి జేరిపోతుల సృజన, అంగన్‌వాడీ టీచర్స్ రమాదేవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## జేపిఎస్‌ల ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*మల్యాల, ప్రభాత వార్త:*



జూనియర్ కాంట్రాక్ట్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి ఆదుకుంటామని సిఎం కేసీఆర్ ప్రకటించడంతో మల్యాల మండలం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల పంచాయతీ కార్యదర్శులు అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం సిఎం కేసీఆర్ చిత్రపటంకు పాలాభిషేకం నిర్వహించారు. న్యాయమైన తమ డిమాండ్లకు సిఎం సహృదయంతో జేపిఎస్ బాధలను అర్ధం చేసుకుని తమను రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఎంపిడివో వెంకటేశం, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, ఎంపివో వాసవి లను కూడా వారు కలిసి కార్యదర్శుల సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## జీలుగ, జనుము విత్తనాలను పంపిణీ చేసిన ఫాక్స్ చైర్మన్ సాగర్ రావు

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండలం పోతారం సింగిల్ విండో పరిధీలోని గ్రామాల రైతులకు మంగళవారం ఫాక్స్ చైర్మన్ ఆయిలనేని సాగర్ రావు జీలుగా, జనుము సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాబోయే వర్షాకాలం పంటలకు గాను పొలాలు బలోపేతం తో పాటు దిగుబడులు అధికంగా వచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై జనుము, జీలుగా విత్తనాలను అందజేస్తుందన్నారు. రైతులు సకాలంలో పొంది సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతారం ఎంపిటిసి కొల్లూరి గంగాధర్, ఏఈఓ ప్రశాంత్, సింగిల్ విండో డైరెక్టర్లు, సీఈవో కంఠం గంగాధర్ పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయండి

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రంలో బుధవారం జరగబోయే జిల్లా బిజెపి కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ అన్నారు. మంగళవారం చందుర్తి మండల కేంద్రంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కార్యకర్తలు నిరంతరం శ్రమిస్తున్నారని ఇందుకోసమే సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మంచి మెజారిటీతో రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా రాష్ట్ర నాయకత్వం దిశానిర్దేశం చేస్తుందని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, ఓబిసి జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్, మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, నాయకులు చింతకుంట గంగాధర్, చిర్రం తిరుపతి, పెరుక గంగరాజు, చింతకుంట సాగర్, పెరుక రంజిత్, కూతురు మహేందర్‌రెడ్డి, మేడిశెట్టి శ్రీహరి, సిరికొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పచ్చకామెర్లతో పదో తరగతి విద్యార్థిని మృతి

### -విషాదంలో కుటుంబం

కోనరావుపేట,ప్రభాతవార్త



అందరి విద్యార్థినిలతో కలిసి పదో తరగతి చదువులో ఉత్తమ ఫలితాలు సాధించగా, ఉన్నత చదువులు చదివించేందుకు తల్లిదండ్రులు ప్రయత్నాలు చేస్తుం డగా, పచ్చకామెర్లు ఆ ఇంటిలో విషాదాన్ని నింపిన ఘటన కోనరావుపేట మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సుతారి భాగ్య-శ్రీనివాస్ రెండో కూతురు సుతారి సిరివెన్నెల(15) అనే విద్యార్థిని పచ్చకామెర్లతో మృతి చెందింది. స్థానికంగా పదో తరగతి చదువుతున్న సిరివెన్నెల మొన్న వెలువడిన పదో తరగతితో మంచి మార్కులు సాధించింది. పక్షం రోజులుగా అనారోగ్యం బారిన పడడంతో గమనించిన తల్లిదండ్రులు కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి, చికిత్స చేయిస్తున్నారు. కానీ వ్యాధి నయం కావడంతో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం కన్నుమూసింది. దీంతో కుటుంబంలో విషాదాన్ని నింపింది. కూతురును కాపాడుకునే క్రమంలో ఇబ్బందులు పడ్డా శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన జేపీఎస్‌లు

తంగళపల్లి, ప్రభాతవార్త :

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షిస్తూ తంగళపల్లి మండలంలోని పద్మనగర్‌లో మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌ల చిత్రపటాలకు జేపీఎస్‌లు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా హాజరైన ఎంపీపీ పడగల మానస మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జేపీఎస్‌లను రెగ్యూలరైజ్ చేయడం సంతోషకరమన్నారు. క్రమబద్ధీకరణకు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, సర్పంచులు ముడారి పోచయ్య, అనిత, వేణుగోపాలరావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షులుగా పిట్టల బాబు

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రంలో మత స్యశాక సహకార సంఘం ఎన్నికలు మంగళవారం జరిగాయి. తొమ్మిది మంది డైరెక్టర్లను సోమవారం ఎన్నుకున్నారు. మంగళవారం అధ్యక్షునిగా పిట్టల బాబు ఉపాధ్యక్షులుగా రేగుల శంకర్, క్యాషియర్‌గా గామ రాజులు ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా ఎడ్ల అంజయ్య, ఎడ్ల శ్రీనివాస్, పల్ల తిరుపతి, పల్ల శంకర్, మటకం దేవయ్య, మోతె రాములు, రేగుల శంకర్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోతె బాబు, మోతె రాములు సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పిట్టల బాబు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. పిట్టల బాబు మూడవసారి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.

## కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

### - ఎంపీపీ పడగల మానస

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని ఇందిరానగర్‌లో కంటి వెలుగును ఎంపీపీ పడగల మానస మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగును గ్రామస్తులందరూ వినియోగించు కోవాలన్నారు. కంటి వెలుగుతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని తలపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు, డాక్టర్ రేఖ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామచంద్ర ఆలయంలో జడ్పీటీసీ

చందుర్తి, ప్రభాతవార్త :



భద్రాచలంలోని శ్రీసీతారా మచంద్ర స్వామి ఆలయంలో చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్-మమత దంపతులు మంగళ వారం కుటుంబ సమేతంగా దర్శించు కుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జడ్పీటీసీకి స్వాగతం పలికి స్వామివారి మండ పంలో ఆశీర్వచనం ఇచ్చారు. అలాగే పర్ణశాలను కూడా దర్శించుకున్నారు.

## అగ్ని ప్రమాదంలో పూరి గుడిసె దగ్ధం...

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తూ గుడిసె దగ్ధమైంది. గ్రామానికి చెందిన కట్కూరి లింగయ్యకు చెందిన పూరి గుడిసె మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా మంటలు వ్యాప్తి చెందడంతో స్థానికులు గమనించి మంటలను ఆర్పి వేశారు. ప్రమాదంలో గుడిసెలో ఉన్నటువంటి సామాగ్రి మొత్తం పూర్తిగా కాలి బూడి దైందని బాధితుడు తెలిపారు. లింగయ్యకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచి చిలుక అంజిబాబు కోరారు. నిరుపేద కుటుంబానికి చెందిన లింయగ్యకు ఆధారం పూరి గుడిసె అగ్ని ప్రమాదంలో కాలి బూడిద కావడంతో ప్రస్తుం ఉండటానికి కూడా ఇల్లులేదని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డబుల్ బెడ్‌రూంను మంజూరు చేయాలని గ్రామ సర్పంచి చిలుక అంజిబాబు, గ్రామస్తులు కోరుతున్నారు.




## తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతి

### జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతి అని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అన్నారు. మంగళవారం గ్రామపంచాయితి కార్యదర్శులు రెగ్యూలర్ చేసినందుకు జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణకు కార్యదర్శులు మర్యదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతి అని మరోసారి రుజువు అయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల స్నేహ పూర్వక సంబంధాన్ని కలిగి ఉందన్నారు. సమస్యల పరిష్కరంలో ముందుంటామని అన్నారు. స్వరాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. బంగారు తెలంగాణ సాధనలో ఉద్యోగుల పాత్ర చాల ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.

## సిఎం కేసిఆర్‌కు కృతజ్ఞతాభివందనాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలంగాణ పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ సమస్యలకు పరిష్కరం చూపుతూ పంచాయితీరాజ్ ఉద్యోగుల మనోధైర్యాన్ని పెంచుతు శాఖ పునర్వ్యవస్థీకరణకు అమోద ముద్ర వేసినందుకు సిఎం కేసిఆర్‌కు జిల్లా పంచాయితీ రాజ్ శాఖ సంఘం అధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు సూర్యప్రకాష్ కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. మంగళవారం సమీకృత కార్యలయంలో కూడలి వద్ద కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజనీరంగ్ అసోసియోషన్ సభ్యులు తెలిపారు.

## గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే సిఎం కప్ పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే సిఎం కప్ 2023 పోటీలను నిర్వహిస్తున్నారని బిఆర్ఎస్ నాయకురాలు, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి అన్నారు. యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి పోటీలకు మంగళవారం బిఆర్ఎస్ నాయకురాలు కందుల సంధ్యారాణి హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, పెద్దపల్లి జిల్లాలోని మండల స్థాయిలో గెలిచి, జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొమురం శ్రీనివాస్, సురేష్, సురేందర్, శ్రీనివాస్, శోభారాణి, రేణుక, మాధవి, కవిత తదితరులున్నారు.

# మహిళలకు అవసరమైన వైద్య పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలి

- థైరాయిడ్ కేసులు అధికమవుతున్న నేపథ్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా జిల్లాలో ఉన్న మహిళలకు వైద్య పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించి, అవసరమైన వారికి తదుపరి చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. మంగళవారం పెద్దపల్లిలోని చీకురాయి రోడ్డు వద్ద గల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కేంద్రాన్ని, పెద్ద బొంకూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆరోగ్య కేంద్రానికి వచ్చిన మహిళలతో మాట్లాడుతూ మహిళా ఆరోగ్య కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి తదుపరి చికిత్సను పూర్తి ఉచితంగా అందించేందుకు ఆరోగ్య మహిళా కేంద్రాలు దోహద ప డుతాయని అన్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఆరోగ్య మహిళా కేంద్రం నిర్వహణ పట్ల విస్తృత ప్రచారం నిర్వహించాలని, ప్రతి ఇంటి వద్ద ఆరోగ్య మహిళా కేంద్రం కరపత్రం అందజేయాలని, మహిళలందరికీ వైద్య సేవలు అందే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్య మహిళా కేంద్రాలకు వచ్చే మహిళలందరికీ జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళిక ప్రకారం అవసరమైన పరీక్షలు నిర్వహించాలని, ప్రతి మహిళకు తప్పనిసరిగా జనరల్ డయాగ్నోస్టిక్, థైరాయిడ్, అనీమియా, సూక్ష్మ పోషక లోపాల పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స అందించాలని, కేసు తీవ్రతను బట్టి రిఫం చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం కంటి వెలుగు శిబిరాన్ని కలెక్టర్ సందర్శించి, అందుబాటులో ఉన్న రీడింగ్ కళ్లద్దాలు, మందుల స్టాక్ వివరాలు, రోజు జరుగుతున్న కంటి పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సుదర్శన్, కంటి వెలుగు కార్యక్రమం ఇన్‌ఛార్జి డాక్టర్ సృజన, ఆరోగ్య మహిళా కేంద్రం ఇన్‌ఛార్జి డాక్టర్ స్వప్న, ఏఎన్ఎంలు, ఆశాలు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సంబంధిత సిబ్బంది తదితరులున్నారు.

# సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్





**ధర్మపురి,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు దూసుకెళ్తున్నారని,సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ధర్మపురి మండలంలోని కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ లబ్దిదారులకు 41 మందికి ప్రభుత్వం నుండి మంజూరైన రూ.41,04,756/- విలువ గల చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు.అనంతరం ధర్మపురి మండలం గాదెపల్లి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లను ప్రారంభించారు.అలాగే గాదెపెల్లి గ్రామంలో రూ.50 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోని బిజెపి పాలనలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజలకు అవసరమయ్యే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం లేదని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బిజెపి నాయకులు విమర్శించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్,పేదింటి ఆడబిడ్డలకు వివాహం కోసం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, వృద్ధులకు, వితంతువులకు,వికలాంగులకు,ఒంటరి మహిళలకు,బిడి కార్మికులకు పెన్షన్ల పంపిణీ,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం,రైతులకు రైతుబంధు,రైతుభీమా,బాలింతలకు కేసిఆర్ కిట్,అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.విద్యవైద్యరంగంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నామని అన్నారు.ప్రతి గ్రామం అభివృద్ధి చెందే విధంగా గ్రామ గ్రామాల్లో కోట్లాది నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలోని అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,ఎంపిపి చిట్టిబాబు,జెడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ,ఎఎంసి చైర్మన్ రాజేష్,తాహశీల్దార్ వెంకటేష్,జైన సింగిల్ విండో చైర్మన్ సొల్లు నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మరణాలను నివారించాలి

- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యాధికారులతో మాతృమరణాలు, లింగనిర్ధారణ, హైరిస్క్ ప్రెగ్నెన్సీ, సి సెక్షన్ ఆపరేషన్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రసవం అనంతరం రక్తహీనత, ఆర్.హెచ్ నెగటివ్ కారణాల వలన సంబవించే మాతృమరణాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణీగా ఉన్న సమయంలో ఆహారం తదితర విషయాలలో జాగ్రత్తలను పాటించేలా చూడాలని తెలిపారు. ఏఎన్ఎంలు తరచు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తు అవసరమైన చికిత్సలను అందించేలా చూడాలని తెలిపారు. ఆసుపత్రులలో ఓపి, ఐపి విధానాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. వరంగా లభించే మాతృత్వాన్ని కించపరిచేలా చేస్తున్న లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా చూడాలని, లింగనిర్ధారణ జరిపే కేంద్రాలను ప్రాథమిక దశలోనే గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిత్యం ఐఎంఎ, పోలీస్, వైద్యశాఖాధికారులు తరచు ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, అలసత్వం వహించే వాటిని సీజ్ చేయడంతోపాటు, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి లలితాదేవి, పిసిహెచ్ఓ కృష్ణభాస్కర్, డాక్టర్ సుజాత, స్త్రీల వైద్యనిపుణుల డాక్టర్ మంజుల, ఇతర వైద్యాధికారులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 26న శ్రీ మహాశక్తి దేవాలయ త్రయోదశ వార్షికోత్సవ వేడుకలు

- హాజరుకానున్న హంపి పీఠాధిపతులు విద్యారణ్య భారతి స్వామిజీ
- 25న కరీంనగర్‌కు చేరుకోనున్న హంపి పీఠాధిపతులు



**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని చైతన్యపురి ముగ్గురు అమ్మవార్లతో శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాసరస్వతి దేవత మూర్తులతో కొలువుదీరి మహిమాన్విత క్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీ మహాశక్తి దేవాలయ త్రయోదశ వార్షికోత్సవ మహోత్సవము ఈనెల 26న అంగరంగ వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి వారి ఆధ్వర్యంలో ఈనెల 26న, శుక్రవారం శ్రీ మహాశక్తి దేవాలయ త్రయోదశ వార్షికోత్సవము నిర్వహించనున్నారు. ఉదయం 4:39 గంటలకు శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహా సరస్వతి అమ్మవార్లకు జగద్గురుల కరకములచే పంచామృతాభిషేకం, ఉదయం 8 గంటలకు స్వస్తి పుణ్యావాచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతోభద్ర మండలం, లక్ష్మీ గణపతి హోమం, రుద్ర సహిత చండీ హోమం, పూర్ణాహుతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగ అనంతరం జగద్గురుల అనుగ్రహ భాషణం చేపట్టనున్నారు. సాయంత్రం 6:30 గంటలకు సుహాసినిలచే సామూహిక కుంకుమ పూజలు, లలిత సహస్రనామ పారాయణం నిర్వహించనున్నారు. శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి, శ్రీ మహా శక్తి దేవాలయ త్రయోదశ వార్షికోత్సవ వేడుకల కోసం ఈనెల 25న కరీంనగర్ పట్టణానికి చేరుకోనున్నారు. శ్రీ మహాశక్తి దేవాలయ వార్షికోత్సవ వేడుకల్లో పూజా కార్యక్రమాల్లో సమస్త హిందువులందరూ పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొంది, కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# అక్రమ మద్యం, ఎన్‌డీపి మద్యం రవాణా, అమ్మకాలపై కఠిన చర్యలు

- జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ పి.శ్రీనివాసరావు



**కరీంనగర్ ప్రభాతవార్త:** అక్రమ మద్యం, ఎన్డిపి మద్యం రవాణా, అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ పి.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఎక్సైజ్ కార్యాలయంలో అక్రమ మద్యం, నాన్ డ్యూటీ పెయిడ్(ఎన్‌డిపి) మద్యం రవాణా అమ్మకాల నియంత్రణపై తీసుకోవలసిన చర్యలపై అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరిండెంట్ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అక్రమ మద్యాన్ని నియంత్రించే విషయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనరన ఎల్.సుబ్బారాయుడు ఆధ్వర్యంలో పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయ సమావేశం జరిగిందని ఇందులో టాస్క్ ఫోర్స్ ఏసీపీ విజయసారథి, సీఐ సృజన్ రెడ్డి, ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెంట్ మణెమ్మ, అర్బన్ సిఐ తాతాజీ, డీటీఫ్ సీఐ చంద్రమోహన్, రూరల్ సీఐ తిరుమలత, తిమ్మాపూర్ సిఐ ఇంద్రప్రసాద్, ఎస్సైలు రూప, చిరంజీవి పాల్గొన్న ఈ సమావేశంలో అక్రమ మద్యం నియంత్రణకు ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో అక్రమ మద్యం, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, అమ్మినా, రవాణా చేసిన, కలిగి ఉన్న కేసు నమోదు చేసి కఠిన చర్యలుంటాయని తెలిపారు.

# ఎంపీ జన్మదిన వేడుకలు

**భువనగిరి ప్రభాతవార్త:** భువనగిరి ఎంపీ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి కోమిటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు 24వ వార్డులో ఘనంగా నిర్వహించారు. వైఎల్ఎన్ఎస్ బ్యాంక్ డైరెక్టర్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు చల్లగురుగుల రఘుబాబు ఆధ్వర్యంలో వార్డు ప్రజలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి, వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు శంకర్ మాటూర్, శ్రీధర్ మహబూబ్ షరీఫ్, నాకోటి రాజేందర్, ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి స్థలాల్లో నివసిస్తున్న వారికి పట్టాలు ఇప్పించండి

- సింగరేణి డైరెక్టర్ పాను కలిసి కోరిన రామగుండం ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణికి చెందిన ఖాళీ స్థలాల్లో అనేక ఏళ్లుగా గృహాలు నిర్మించుకొని నివసిస్తున్న వారికి జీవో నెంబర్ 76 ప్రకారం ఇళ్ల పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంగళవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో సింగరేణి డైరెక్టర్ పా బలరాంను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిసి విన్నవించారు. జీవో నెంబర్ 76 ప్రకారం పట్టాల కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నప్పుడు కొన్ని సర్వే నెంబర్లు రిజెక్ట్ అవుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న సివిల్ పనులను, గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయిన జనగామ వంతెనను త్వరితగతిన పునర్నిర్మించాలని, తాగునీటి సమస్య ఉన్నందున ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. దీనికి డైరెక్టర్ బలరాం సానుకూలంగా స్పందిస్తూ, రానున్న రోజుల్లో రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి వచ్చి సమస్యలను స్వయంగా పరిశీలించి, తగిన పరిష్కారం చేస్తానని తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యం

- మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు



**జమ్మికుంట, ప్రభాతవార్త:** మున్సిపల్ పాలకవర్గ అధికారుల సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమని జమ్మికుంట జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. మంగళవారం జమ్మికుంట మున్సిపాలిటీ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మున్సిపాలిటీ పాలకవర్గం అధికారులు సమన్వయంతో పనిచేసి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో జరిగిన అభివృద్ధి పనులు ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనములు ఇతర బిల్లుల చెల్లింపులకై 62 అంశాలను ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటి కౌన్సిల్ సమావేశం జరగగా మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్ ను మున్సిపల్ పాలకవర్గం శాలువాలతో ఘనంగా సన్మానించారు. వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్, ఏఈ చంద్రకళ, మేనేజర్ భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# రైతన్న నిలువునా మునుగుతున్న పట్టించుకోని కేసీఆర్

- కొనుగోలు సెంటర్లలోనే ధాన్యం - ప్రభుత్వ అలసత్వంపై ఉద్యమిస్తాం
- బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల ఫైర్ - కొనుగోలు కేంద్రాల సందర్శన



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతన్న నిలువునా మునుగుతున్న పట్టించుకోకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ ఫాంహౌస్‌లో సేదతీరుతున్నాడని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత గుజ్జుల రామకృష్ణా రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం జిల్లాలోని పెద్దపల్లి, జూలపల్లి, ధర్మారం మండలాల్లోని కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. అక్కడున్న ధాన్యాన్ని పరిశీలించి, రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో మీనామేషాలు లెక్కించడం వల్ల నెలన్నర గడుస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం కుప్పలు ఉన్నాయని తెలిపారు. మిల్లర్లతో కుమ్మక్కైన ప్రభుత్వం బస్తాకు 8 కిలోల చొప్పున తరుగు తీయడం నీచమైన చర్యగా అభివర్ణించారు. తరుగు తీస్తే సహించబోమని ప్రకటనలు మాత్రమే చేస్తున్నారని, ఆచరణలో మాత్రం ఘోరంగా విఫలం అయ్యారని దుయ్యబట్టారు. ధాన్యం తరలించడానికి అవసరమయ్యేర లారీలను, వర్షం వస్తే ధాన్యం కప్పడానికి టార్పాలిన్ కవర్లను అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తామని చెప్పిన కెసిఆర్ ఇప్పటి వరకు రూపాయి కూడా చెల్లించకపోవడం, రైతుల పట్ల ఉన్న కపట ప్రేమకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే రాష్ట్రంలో అవినీతి, రైతు వ్యతిరేక పాలన అంతమవుతుందని, బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి రైతులకు కష్టాలు లేకుండా చూస్తామని భరోసా కల్పించారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం నిల్వల జాబితాను తయారు చేసి మరో రెండు, మూడు రోజుల్లో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట బిజెపి మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్య, నాయకులు కౌశిక హరి, కన్నం అంజన్న, మీసా అర్జున్ రావు, ఠాకూర్ రాంసింగ్, పిన్నింటి రాజు, వెల్లంపల్లి శ్రీనివాస రావు, వర్ర సమ్మయ్య, పల్లె సదానందం, పెండ్యాల కుమార్, ముకిరి రాజు, ఆదికేశవ రావు, తుడి రవి, శాతరాజు రమేష్, పదాల అశోక్ రావు, మామిడాల రమేష్, ఎండి.ఫహీం, శీలారపు ఓదెలు తదితరులున్నారు.

# బిటి రోడ్ పనులను ప్రారంభం చేసిన ఎమ్మెల్యే దాసరి



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త:** కాల్వశ్రీరాంపూర్ మండలం అంకంపల్లి గ్రామంలో డిఎంఎఫ్‌టి ద్వారా 3 కోట్ల 40 లక్షల రూపాయలతో వాజ నుండి ఆర్ అండ్ బి రోడ్ వరకు నిర్మించే బిటి రోడ్ పనులను మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డును నెల రోజులలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గుత్తేదారుకు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పల్లెలో రహదారులు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్,జెడ్పిటిసి వంగళ తిరుపతి రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడుఎ పురం గౌడుగు రాజకొమురయ్య,పిఎసిఎస్ చైర్మెన్ లు చదువు రామచంద్రారెడ్డి,గజవెల్లి పురుషోత్తం,మాజీ ఎఎంసి చైర్మన్ లు జిన్నా రామచంద్రారెడ్డి,కొట్టె సుజాత రవి,యూత్ మండలా ధ్యక్షుడు నూనెటి కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సంధ్య వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు చిరంజీవి,రాణి మోహన్,స్వప్న నాగరాజు,ఎంపీటీసీ పెండ్లి సంపత్,కాల్వశ్రీరాంపూర్ సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు,మండల కన్వీనర్ నరెడ్ల సదయ్య, మాజీ సర్పంచ్‌లు మల్లన్న,సంజీవ్,గ్రామశాఖ అధ్యక్షుడు సర్సింగం,మల్లేష్, హరీష్,సీనియర్ నాయకులు నాంసాని నాగరాజు, కూకట్ల నవీన్,కదురు రాజిరెడ్డి,మల్లయ్య,ఓదెలు,గౌడుగు మల్లేష్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.

# రైస్ మిల్లుల్లో సివిల్ సప్లై అధికారుల తనిఖీలు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** మండలంలోని సుద్దాల, కదంబాపూర్ రైస్ మిల్లుల్లో సివిల్ సప్లై విజిలెన్స్ అధికారులు మంగళవారం దాడులు చేపట్టి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారులు రైస్ మిల్లుల్లోని రికార్డులను పరిశీలించారు. ఓ రైతు అధికారులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 40 కిలోల బస్తాకు దాదాపు 5 కిలోల తరుగు తీస్తూ రైతులను మోసం చేస్తూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదు చేయగా అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సరఫరా అయిన ట్రక్కు సీట్లను మిల్లుకు చేరిన తరువాత రైతులకు ఇచ్చిన రసీదులను సేకరించి ఆరా తీస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతులు అమ్ముకుందామని అనుకుంటే మిల్లర్లు దోపిడికి పాల్పడుతున్నారని, మిల్లర్లపై అధికారులు వెంటనే విచారణ జరిపి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని మండల రైతులు జిల్లా కలెక్టర్‌ను వేడుకుంటున్నారు.



# ధాన్యం కొనుగోళ్లు చేయడం లేదని రైతుల ఆందోళన

- మూడపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో, ధర్నా - పోలీసుల జోక్యంతో విరమణ

**చందుర్తి, ప్రభాతవార్త:** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదంటూ రైతులు మంగళవారం చందుర్తి మండలం మూడపల్లి వద్ద వేములవాడ- కోరుట్ల ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రైతుల ధర్నాతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సిఐ కిరణ్ కుమార్ రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా కలెక్టర్ రావాలంటూ రైతులు భైఠాయించారు. ఇప్పటికే వడగళ్ల వానతో నష్టపోయామని, మళ్లీ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. లారీల కొరతతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని రైతులు ఆరోపించారు. అలాగే క్వింటాల్‌కు తరుగు పేరిట ఐదు కిలోలు కట్ చేస్తున్నారన్నారు. తహసీల్దార్ మజీద్ హమీతో ఆందోళన విరమించారు. ఆందోళన చేసిన రైతులకు సర్పంచ్ చిలుక అంజిబాబు సంఘీభావం ప్రకటించారు.



# మట్టి మాఫియాకు అండగా ప్రభుత్వ అధికారులు

- కళ్లుండి చూడని జిల్లా పాలన యంత్రాంగం
- రూ.10 కోట్ల మట్టి కుంభకోణం - మాజీ ఎమ్మెల్యే గోనే

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి నియోజక వర్గంలో జరుగుతున్న మట్టి, ఇసుక మాఫియాపై మాజీ ఎమ్మెల్యే గోనే ప్రకాష్ రావు ధ్వజమెత్తారు. ప్రజాహిత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సిహెచ్.సత్యనారాయణ రెడ్డితో కలిసి మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోనే ప్రకాష్ రావు మాట్లాడారు. పెద్దపల్లి పరిసర గ్రామాల్లో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలకు పోలీసులు అండగా నిలవడం పట్ల మండిపడ్డారు. మండలంలోని రాఘువాపూర్ గ్రామంలో జరుగుతున్న మట్టి తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులను బెదిరించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి 50శాతం కమీషన్ తీసుకుంటూ ఇటుక బట్టీల యాజమానులకు చెరువు మట్టి తవ్వుకోవడానికి అనుమతులు ఇస్తున్నాడని ఆరోపించారు. లక్ష క్యూబిక్ మీటర్లకు అనుమతులు తీసుకొని 10లక్షల క్యూబిక్ మీటర్ల మేర అక్రమంగా తవ్వుకొని దంప్ చేశారని తెలిపారు. ఇదే విషయమై మైనింగ్ అధికారులను సమాచార హక్కు చట్టం ద్వారా సమాధానం ఇవ్వాలని కోరడంతో మట్టి నిల్వలను తరలిస్తున్నారని, దాదాపు రూ.10కోట్ల మేర కుంభకోణం జరిగిందని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు చెబితే అవినీతి పరులకు అండగా నిలవడం పోలీసులు మానుకోవాలని, అలాంటి వారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అయిదు రోజుల్లో అవినీతిని కక్కిస్తానని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు విద్య పేరుతో ఇటు అధికార మదంతో దోచుకున్నది చాలని, ఇకపై ప్రజాహిత కార్యక్రమాలపై దృష్టి సారించి ప్రజల మెప్పును పొందాలని స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి హితవు పలికారు. ఎమ్మెల్యే, పోలీసు అధికారుల మామూళ్ల దందాపై తెలంగాణ రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు టిపిసిసి సెక్రటరీ, జెడ్పీటిసి గంట రాములు యాదవ్, హాజీ, రహూఫ్ ఉల్లా ఖాన్ తదితరులున్నారు.



# రైతులను నట్టేట ముంచుతున్న రైస్ మిల్లర్లు

## - క్వింటాల్‌కు 5 కిలోల నిలువు దోపిడీ



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**
రైతులను రాష్ట్ర ప్రభుత్వం నట్టేట ముంచుతుందని మాజీ ఎమ్మెల్యే, బిజెపి సీనియర్ నాయకులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, కాశిపేట లింగయ్య ఆరోపించారు. మంగళవారం సుల్తానాబాద్ మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు అరుగాలం కష్టపడి పంట పండిస్తే, రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు విషయంలో ప్రణాళికబద్ధంగా వ్యవహరించకపోవడంతో అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. అకాల వర్షాలతో ఒకవైపు రైతులు కన్నీరు పెడుతుంటే ప్రభుత్వం ఐకెపి సెంటర్లతో, రైస్ మిల్లర్లతో కుమ్మకై క్వింటాల్‌కు 5 కేజీలు తరుగు తీస్తూ నిలువుదోపిడీ చేస్తుందని మండిపడ్డారు. రైతు గోస తగిలి రాష్ట్ర ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని అన్నారు. రైతులు పండించిన ధాన్యంలో తరుగు తీయడం మాని, మద్దతు ధరకు యథావిధిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులతో కలెక్టరేట్ ముందు మహాధర్నా చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కౌశిక హరి, గడ్డం మైపాల్ రెడ్డి, అశోక్ రావు, అల్లంకి రాజన్న, రమేష్, సంపత్, శంకరయ్య, పిన్నింటి రాజు, సదానందం తదితరులున్నారు.

# నకిలీ విత్తనాలు, నకిలీ మందులు అమ్మితే క్రిమినల్ కేసులు తప్పవు : ఎస్ఐ



**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండల పరిధిలోని ఓదెల, పోత్కపల్లి గ్రామాల్లోని ఫెర్టిలైజర్ షాపులను మంగళవారం పోత్కపల్లి ఎస్ఐ రామకృష్ణ, అగ్రికల్చర్ అధికారి నాగార్జునతో కలిసి ఫెర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిల్వ ఉంచిన విత్తనాలతో పాటు ప్యాకింగ్ తీరును పరిశీలించి విత్తనాల నిల్వల రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ.... రైతులు నాణ్యత ప్రమాణాలు కలిగిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని తక్కువ ధరకు లభిస్తున్నాయనే ఉద్దేశ్యంతో ప్యాకింగ్, బార్ కోడింగ్ లేని అనుమానస్పదంగా ఉండే విత్తనాలను కొనుగోలు చేయవద్దని, రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సందర్భంలో సదరు కంపెనీలకు చెందిన విత్తనాల నాణ్యత ప్రమాణాలను పరిశీలించి కొనుగోలు చేయాలని, ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే సంబంధిత వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలని, నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి మోసపోయే బదులు పంటల సాగు ప్రారంభంలో నిపుణులను సంప్రదించి, నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులను విక్రయించే వ్యాపారులు, మధ్య దళారీలు, ఏజెన్సీల నిర్వాహకులపై వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను విక్రయించే వారి సమాచారం ఉంటే అందించాలని, సమాచారం అందించే వారి పేర్లను గోప్యంగా ఉంచి నగదు పారితోషికాన్ని అందజేస్తామని తెలిపారు.

## భారత దేశ దళిత వైతాళికుడు మ్యాదరి భాగ్యరెడ్డి



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
భారత దేశ దళిత వైతాళికుడు, తొలి తెలుగు దళిత కిరణం మ్యాదరి భాగ్యరెడ్డి అని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బొంకూరి మధు, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిరా మణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, మహాత్మ జ్యోతి రావు పూలే, బాబా సాహేబ్ అంబేద్కర్ మిషన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మ్యాదరి భాగ్యరెడ్డి 135వ జయంతి వేడుకలను గోదావరిఖనిలోని తెలంగాణ అంబేద్కర్ భవన్ నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ భవన్‌లో సంఘం పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ పోగుల రంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ట్రస్ట్ భవన్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి మ్యాదరి భాగ్యరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు సలిగంటి ఓదెలు, కోంఢ్ర వెంకటేష్, జిలకర రామస్వామి, ఇందారపు రవి, పాత రాజయ్య, కాదాశి సాయి తేజ, మంతెన పవన్ తదితరులున్నారు.

## సింగరేణి స్విమ్మింగ్ పూల్ పునఃప్రారంభం



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
గోదావరిఖనిలోని జవహార్‌లాల్ నెహ్రూ స్టేడియంలో గల సింగరేణి స్విమ్మింగ్ పూల్‌ను మంగళవారం నుంచి పునఃప్రారంభించడం జరిగిందని ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## ఏఐసిసి కార్యదర్శిని సన్మానిస్తున్న డిసిసి అధికార ప్రతినిధి

**మంథని - ప్రభాతవార్త**
ఏఐసిసి కార ్యదర్శిగా ఉంటూ పార్టీ అధిష్టానం ఇచ్చిన కర్నాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ కర్నాటక ప్రాంత ఇంఛార్జీగా నియమించగా సమర్థవంతంగా భాద్యతలు నెరవేర్చి అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ అధికారంలోకి రావటానికి కీలకభూమిక పోషించిన ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే ్య శ్రీధర్‌బాబును మంగళవారం డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ అభినందించారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నివాసంలో కలసి ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముసు ్గల సురేందర్‌రెడ్డి, పట్టణ అద్యక్షుడు పోలు శివ, రవితేజ గౌడ్, శ్రీనివాస్

## కుమ్మక్కై రైతులను దోచుకుంటున్న ప్రభుత్వం - రైస్ మిల్లర్లు



**ఎలిగేడు, ప్రభాతవార్త :**
రైతులు ఆరుగాలం శ్రమించి, పండించిన వరిధాన్యంను తరుగు పేరుతో ప్రభుత్వం, రైస్‌మిల్లర్లు, అధికారులు కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నారని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు గుజ్జుల రామకృష్ణారెడ్డిలు అన్నారు. మంగళవారం ఎలిగేడు మండల కేంద్రంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బిజెపి నాయకులతో సందర్శించి, రైతులు పడుతున్న ఇబ్బందులు, కష్టాలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో మండలానికో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులు పడుతున్న ఇబ్బందులు, జరుగుతున్న అక్రమాలపై శాంపిల్‌గా తీసుకొని బిజెపి ఆధ్వర్యంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రెండు కిలోలు అదనంగా తూకం వేస్తున్నప్పటికీ రైస్ మిల్‌కు పోయాక తరుగు పేరుతో కటింగ్ పెడుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రంలో తూకం వేసి పంపించాక రైతుకు, రైస్‌మిల్‌కు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. తూకం వేసి మిల్‌కు పంపాక కేంద్రం నిర్వాహకులు, సివిల్ సప్లైయ్, కలెక్టర్, జేసీలు చూసుకోవల్సిన బాధ్యతవారిపై ఉందన్నారు. త్వరలోనే తేదీని ప్రకటించి రైతుల పక్షాన పోరాటం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాశీపేట లింగయ్య, బిజెపి సీనియర్ నాయకులు కౌశిక్‌హరి, మీస అర్జున్‌రావు, గర్రెపల్లి నారాయణస్వామి, బిజెపి ఎలిగేడు మండలపార్టీ అధ్యక్షులు మామిడాల రమేష్, ఇల్లందుల పరుశరాములు, గాదె రంజిత్‌రెడ్డి, కంకణాల జ్యోతిబసు, వివిధ మండలాల నుండి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రైతులు జీలుగు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

### - ఎంపీపీ, జెడ్పిటిసి



**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**
రైతులు సబ్సిడీపై ప్రభుత్వం అందజేస్తున్న జీలుగు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డిలు అన్నారు. మంగళవారం కాల్వశ్రీరాంపూర్ సహకార సంఘాల్లో రైతులకు జీలుగు విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పంట దిగుబడులు పెంచేందుకు ప్రభుత్వం సబ్సిడీపై జీలుగు విత్తనాలను అందజేస్తుందని 30 కిలోల బస్తకు ఎనిమిది వందల యాభై రూపాయలు చెల్లించి తమ పొలాల్లో దిగుబడి కోసం చల్లుకోవాలని సూచించారు. కాల్వశ్రీరాంపూర్ వ్యవసాయ సహకార సంఘాల్లో అందుబాటులో ఉన్నాయని రైతులు తమ పట్టాదార్ పాస్ బుక్ తీసుకొని జీలుగు విత్తనాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కామెడీ సంధ్య వెంకటరెడ్డి, స్థానిక సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జిన్నా రామచంద్రరెడ్డి, మల్యాల మాజీ సర్పంచ్ రవీందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన - బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి ఉష



**ఎలిగేడు, ప్రభాతవార్త :**
ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలోని మారం రమేష్ గత కొద్ది రోజుల కింద ప్రమాదవశాత్తు బైక్ నుండి కింద పడి తీవ్ర నడుము నొప్పితో బాధపడుతూ ఉండగా ఈ విషయాన్ని స్థానిక మండల అధ్యక్షులు మారం సతీష్‌యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి ఉషకి తెలియజేయగా వారు వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ వంతు సహాయం 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నియోజకవర్గ కోశాధికారి ఎండీ రియాజ్, ముప్పిరితోట బిఎస్పీ నాయకులు అల్లి రమేష్, పూరెళ్ల నరేష్‌గౌడ్, చీకటి సందీప్, కోట కమలాకర్, గుడికందుల సాయి, కరట్లపల్లి రజినీకాంత్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల ఫ్లెక్సీలు తొలగించటమే బహుజనవాదమా

**- అధికారపార్టీకి ఒక రూల్ ప్రతిపక్షానికి మరో రూలా**

**- ఫ్లెక్సీల తొలగింపుపై కాంగ్రెస్ నాయకుల ఆందోళన**





మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన బహుజనులు ఫ్లెక్సీలు కట్టుకుంటే 24గంటలు గడవకముందే అధికారపార్టీ వారు మున్సిపల్ సిబ్బందితో తొలగించటం బహుజనవాదం కాదని అధికార పార్టీ దిగజారుడు తనానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మంగళవారం మంథని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ అధికారుల చర్యలను నిరసిస్తూ రాస్తారోకోనిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తమ నాయకుడు ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కీలకభూమిక పోషించి తిరిగి మంథనికి వచ్చిన సందర్బంగా కాంగ్రెస్‌పార్టీవారు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను 12గంటలు గడవకముందే మున్సిపల్ సిబ్బందిద్వార అధికార పార్టీనాయకులు తొలగించివేయటం పట్ల కాంగ్రెస్ పార్టీ అంటే వారు ఎంత బయపడుతున్నారో తెలుస్తుందన్నారు. ఇదే అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారి ఫ్లెక్సీలు నెలల తరబడి ఉన్నా వాటిని మున్సిపల్ సిబ్బంది ఎందుకు తొలగించటం లేదని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు తొలగించినంత మాత్రానా ప్రజల హృదయాల్లోనుండి కాంగ్రెస్ పార్టీని శ్రీధర్‌బాబు తొలగించలేరన్నారు. ఎస్సీ, బీసీ నాయకులు కట్టుకున్న ఫ్లెక్సీలను తొలగించటం బహుజనవాదం కాదని బహుజనులంటే కేవలం బిఆర్ఎస్ పార్టీలో ఉన్నవారు కాదన్నారు. మున్సిపల్ కమీషనర్ ఏకపక్షంగా వ్యవహరించటాన్ని తాము జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వారు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో అందరిని సమానంగా చూడాల్సిన అవసరం మున్సిపల్ కమీషనర్‌కు ఉంటుందన్నారు. అనంతరం తాహసీల్దార్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి తాహసీల్దార్ బండి ప్రకాశ్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, కాం గ్రెస్ నాయకులు పోలు శివ, మంథని సత్యం, రాం రాజశేఖర్, సీమంతుల ఓదెలు, పర్వతాలు యాదవ్, మంథని సురేష్, శ్రీనివాస్, పెంటరి రాజు, భండారి ప్రసాద్, మోహన్, ఎరుకల ప్రవీణ్, వేల్పుల రాజు, అలీం, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# టిసిఎస్ వ్రాత పరీక్షకు ఆసక్తి గల యువతీ, యువకులు హాజరు కావాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మే 25న టిసిఎస్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌లో భాగంగా ఓబిసి ట్రైనీ పొజిషన్ కోసం వ్రాత పరీక్ష నిర్వహిస్తుందని, ఆసక్తి, అర్హత గల యువతీ, యువకులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వారు అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం కరీంనగర్‌లోని వివేకనంద డిగ్రీ, పిజి కళాశాలలోని బిపిఓ ట్రైనీ కోసం రిక్రూట్మెంట్ డ్రైవ్ కోసం వ్రాత పరీక్ష నిర్వహిస్తున్నారని, న్యూమరికల్ ఎబిలిటీ, వెర్బల్ ఎబిలిటీ, కాంప్రెహెన్షన్ రీడింగ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించి 80 ప్రశ్నలకు 65 నిమిషాల సమయంతో వ్రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2021 నుంచి 2023 సంవత్సరాల వరకు పాసైన బిబిఎ, బికాం, బిఎస్సీ జనరల్ , బిఎ, బిబిఎం, బిఎఎఫ్, బిబిఐ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు, అకాడమిక్‌లో 50శాతం, ఐదు కంటే ఎక్కువ సిజిపిఎ వచ్చి



విద్యార్థులు మే 25న ఉదయం9గంటలకు వ్రాత పరీక్ష కోసం హాజరు కావాలని, పరీక్షకు హాజరయ్యే యువతీ, యువకులు పాస్ పోర్టు సైజ్ ఫొటో, టిసిఎస్ దరఖాస్తు ఫారం, రెజూ్యమ్, ప్రభుత్వ ఫొటో గుర్తింపు కార్డు, పదవ ఇంటర్ మార్క్ షీట్, గ్రాడ్యుయేషన్ సెమిస్టర్‌ల వారీగా మార్క్ షీట్లు, డిగ్రీ సర్టిఫికేట్‌లు ఒరిజినల్ తీసుకొని రావాలని తెలిపారు. వ్రాత పరీక్షలో రాణ ఇంచిన వారికి ఇంటర్వ్యూ నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, జిల్లాలో ఆసక్తి, అర్హత కలిగిన యువతీ, యువకులు లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9849737313కి సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# సిద్దపల్లి నుండి అక్రమంగా ఎర్రమట్టి రవాణా

**- అక్రమంగా మట్టి దందా చేస్తున్న వారిపై చర్యలు లేవా**

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం సిద్దపల్లి గ్రామం నుండి అక్రమంగా ఎర్రమట్టిని కొంతమంతి అక్రమార్కులు యధేచ్ఛగా తరలిస్తున్నారు. సిద్దపల్లి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ట్రాక్టర్లద్వార రాత్రి సమయంలో తెల్లవారు జామున ఇష్టారాజ్యంగా ఎర్రమట్టిని అ క్రమంగా రవాణా చేస్తున్నారు. ప్రభుత్వ భూమిలో ఎర్రమట్టిని తవ్వుతూ యధేచ ్ఛగా తరలిస్తున్నారు. మంగళవారం సిద్దపల్లి గ్రామం నుండి మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి గ్రామానికి అనేక ట్రాక్టర్లతో ఎర్రమట్టిని అక్రమంగా తరలించారు. ఎర్రమట్టి అక్రమ రవాణా చేస్తున్న వారి వివరాలు తెలిసినను సంబంధిత అధికారులు వారిపైన ఏలాంటి చర్యలు తీసుకోవటం లేదని ప్రజలు వాపోతున్నారు. అక్రమంగా తరలించే ఎర్రమట్టి ట్రాక్టర్లు రాత్రి సమయంలో, తెల్లవారుజాములో అతి వేగంగా నడపటంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వీటిపైన సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# విజయవంతంగా ఎస్‌సిఇయు రాష్ట్ర మహాసభలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని కేంద్రంగా రెండు రోజుల పాటు జరిగిన సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర 16వ మహాసభలు విజయవంతంగా జరిగాయని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాసభలకు సహకారాలు అందించి విజయవంతానికి కృషి చేసినందుకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా 18 మందిని రాష్ట్ర ఆఫీస్ బేరర్స్‌గా, 25 మందిని రాష్ట్ర కమిటీ సభ్యులుగా, మొత్తం 43 మందితో రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మరోసారి గౌరవ అధ్యక్షులుగా ఈ.రాజారావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తుమ్మల రాజారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మంద నర్సింహా రావు, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా ఎస్.నాగరాజు గోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బి.మధు, రాష్ట్ర కోశాధికారిగా వై.వెంకటేశ్వర్లుతోపాటు పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తీర్మానాలు చేయడం జరిగిందని, వాటి పరిష్కారం కోసం భవిష్యత్ పోరాటాలుంటాయని తెలిపారు. సమావేశంలో నాయకులు మేదరి సారయ్య, మెండే శ్రీనివాస్, ఆసరి మహేష్, ఎస్‌కె.గౌస్, ఆరెపల్లి రాజమౌళి, దాసరి సురేష్, మామిడాల శ్రీహరి, ఐ.రమేష్, జి.శంకర్, ఇప్పల్లపల్లి సతీష్ కుమార్, జె.మల్లేష్, రాజయ్య తదితరులున్నారు.




# నాణ్యమైన బొగ్గుతో ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలి

**- సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



నాణ్యమైన బొగ్గుతో సింగరేణి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలని సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో మంగళవారం డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్‌తో కలిసి ఆర్జీ 2 ఏరియా ఓసిపి 3, ఆర్జీ 1 ఏరియా ఓసిపి 5 పని స్థలాలను పరిశీలించారు. ముందుగా సర్వే మ్యాప్ ద్వారా పని స్థలాలను పరిశీలించి, ఓసిపి 3, ఓసిపి 5 ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో డిమాండ్‌కు తగ్గట్లుగా బొగ్గు ఉత్పత్తికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వ్యూపాయింట్ ద్వారా ఓసిపి 3 పని స్థలాలను పరిశీలించిన అనంతరం ప్రాజెక్ట్ కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారులతో సమావేశమై గనికి కేటాయించిన లక్ష్యాలు, అందుకు చేపట్టాల్సిన ప్రణాళికలు, తదితర విషయాలపై చర్చించారు. సమావేశంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఓసిపి 5 ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, ఓసిపి 3 మెనేజర్ డి.రమేష్, ఓసిపి 3 సర్వే అధికారి నర్సింగ రావు, ఓసిపి 5 సర్వే అధికారి అలీ, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులున్నారు.

# ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్

**-సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ కమిటీ ఏర్పాటు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో పని చేస్తున్న సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ కమిటీని మంగళవారం ఏర్పాటు చేశారు. పానుగంటి రాజలింగం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఆర్జీ 2 ఏరియా ఉపాధ్యక్షులు బొక్కల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన కమిటీని అభినందించారు. నూతనంగా ఎన్నికైన ఫిట్ సెక్రటరీ అరుకాల శ్రీనివాస్‌కు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీలో ఉన్న సామాజిక వర్గానికి ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుండి పరిష్కరించాలని తెలిపారు. సింగరేణిలో సెక్యూరిటీ విభాగం ఎంతో కీలకమైందని, సంస్థ ఆస్తులను రక్షించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. కమిటీలో ట్రెజరర్‌గా రత్నం దేవదాసు, ముఖ్య సలహాదారునిగా జాడి వెంకటి, మూడు షిఫ్ట్‌ల ఇన్‌ఛార్జిలుగా లింగాల శ్రీనివాస్, సల్లం శ్రీనివాస్, ఎలబోతారం సారయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బానోత్ పర్శ నాయక్, టి.సంజీవ్ రావు, గూడేపు రవీందర్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఆర్జీ 2 ట్రెజరర్ ఈదునూరి మహేందర్, సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



చందుర్తి, ప్రభాతవార్త :
జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరించేందుకు కమిటీని ఏర్పాటు చేయగా చందుర్తి మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలర్ చేయాలని ముఖ్యమంత్రి నిర్ణం తీసుకోవడం అభినందనీయమని పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు అజ్మీర లింగమూర్తి అన్నారు. ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో రవీందర్, ఎంపివో ప్రదీప్‌తో పాటు కార్యాలయ సిబ్బంది స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వంగ ప్రభాకర్, నరేందర్, రమేశ్, పరశురాం, అనిల్, ప్రసాద్, సందీప్, తిరుపతి, వంశీకృష్ణ, నరేష్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎగుర్ల ప్రశాంత్ నియామకం

తంగళపల్లి, ప్రభాతవార్త :
తంగళపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎగుర్ల ప్రశాంత్‌ను జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనాథ్, సిరిసిల్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చుక్క రాజశేఖర్‌లు మంగళవారం నియామకం చేశారు. ఈ మేరకు తన నియామకానికి సహకరించిన కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేనరెడ్డి లకు ప్రశాంత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని యువతకు అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రెడ్డిమల్ల భాను, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి గడ్డం మధుకర్(చోటు), పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి అకేని సతీష్, యువజన కాంగ్రెస్ చుక్క రామస్వామి, బొల్లారం స్వామి, ప్రశాంత్, ప్రదీప్, లింగారి అజయ్,



సాగర్, అనూష , కాళిదాసు, రమణారెడ్డి, ప్రణీత్, రాజుతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# వేజ్‌బోర్డులో జాతీయ కార్మిక సంఘాలు చేసిందేమీ లేదు

- సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాం
- టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్



గోదావరిఖని, ప్రభాతవార్త.
వేజ్‌బోర్డులో జాతీయ కార్మిక సంఘాలు చేసిందేమీ లేదని, కేవలం కార్మికులను మభ్య పెట్టేందుకే సంబురాలు జరుపుతున్నారని టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య అన్నారు. మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేంలో వారు మాట్లాడారు. కోల్ ఇండియాలో ఒక మాట, సింగరేణిలో మరో మాట మాట్లాడుతూ జాతీయ కార్మిక సంఘాలు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నాయని అన్నారు. సింగరేణి కార్మికులకు తాము ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చామని చెప్పారు. కేవలం చిన్న చిన్న సమస్యలు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, సింగరేణి యాజమాన్యం ఈ సమస్యలను పరిష్కరించడంలో సాకులు చెబుతూ కాలయాపన చేస్తుందని అన్నారు. సింగరేణి యాజమాన్యం ఈ నెలాఖరు లోపు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డిస్మి స్ కార్మి కులకు మరో అవకాశం కల్పించాలని, మారుపేర్లను మార్చాలని, తదితర డిమాండ్లను పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా వేసవి నేపథ్యంలో ఎండలు దండికొడుతున్నాయని, ఓసిపిల్లో యంత్రాలు పని చేయడం లేదని, దీంతో కార్మికులు ఎలా పని చేస్తారని, యంత్రాలు పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, కార్మికుల పని వేళల్లో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు నూనె కొమురయ్య, జాహెద్ పాషా, గండ్ర దామోదర్ రావు, పుట్ట రమేష్, మంద రమేష్ తదితరులున్నారు.

## ఆర్ఎఫ్‌సిఎల్ కార్మికుల సమస్యలపై చర్చలు



గోదావరిఖని, ప్రభాతవార్త.
కేంద్ర కార్మిక శాఖ అధికారి సమక్షంలో ఆర్ఎఫ్‌సిఎల్ యాజమాన్యంతో యూనియన్ నాయకులు అంబటి నరేష్ మంగళవారం కార్మికుల సమస్యలపై చర్చించారు. నెల రోజుల వ్యవధిలో కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వేతనాల పెంపు, మౌళిక సదుపాయాల కల్పనపై ఈ చర్చల్లో అధికారులను డిమాండ్ చేశారు. దీనికి వారు సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. చర్చల్లో నాయకులు లింగాల సారన్న, బత్తుల రాములు, కషనవేని రాజయ్య, నిమ్మల రవి, బొడ్డుపల్లి రాజు తదితరులున్నారు.

## 35వ వార్డులో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

పెద్దపల్లి, ప్రభాతవార్త.
రానున్న వరాకాలం దృష్ట్యా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా 35వ వార్డులో కౌన్సెలర్ దేవనంది రమాదేవి, మున్సిపల్ కమీషనర్ మట్ట



శ్రీనివాస్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ తడి చెత్త, పొడి చెత్తపై మంగళవారం అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వస్తువులు, ఖాళీ సీసాలను వేరు చేసి చెత్తను సెగ్రిగేషన్ చేసి, ఇంటికి వచ్చే మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని వార్డు ప్రనజలకు సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ పట్టణంలోని మున్సిపల్ పరిధిలో ప్లాస్టిక్ కవర్లను నిషేధించడం జరిగిందని, ప్లాస్టిక్ కవర్లు వినియోగించిన వారికి జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షన్ కో ఆర్డినేటర్ ఆరెపల్లి సురేందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పులిపాక రాజు, జవాన్ కరుణాకర్, మెప్మా ఆర్‌పి స్రవంతి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ



వేములవాడ, ప్రభాతవార్త :
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి అనుబంధ ఆలయం బద్దిపోచమ్మ ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. రాజన్నను దర్శించుకున్న అనంతరం బద్దిపోచమ్మకు బోనం మొక్కు చెల్లించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా భక్తులు నైవేద్యం వండిన బోనాన్ని నెత్తిమీద పెట్టుకొని డప్పు చప్పుళ్ల మేళతాళాలతో ఊరేగింపుగా ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి బోనం మొక్కు చెల్లించేందుకు క్యూలైన్లలో బారులు తీరారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనం మొక్కుతో పాటు కల్లుసాక సమర్పించారు. భక్తుల రద్దీతో ఆలయం పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది.

## కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ మోడల్ స్కూల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి సన్మానం




తంగళపల్లి, ప్రభాతవార్త :
తంగళపల్లి మండలంలోని మండేపల్లి మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ 2022-23 సిఈసి విభాగంలో 970/1000 మార్కులు సాధించిన మండేపల్లి గ్రామానికి చెందిన తిమ్మనగరం లత రమేష్‌ల కూతురు మేఘనను శాలువా, మెమోంటోతో సన్మానించి ప్రోత్సాహకంగా నగదును సిరిసిల్ల ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గజబీంకార్ రాజన్నల చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మేఘన ఉన్నత స్థాయికి ఎదిగి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కొత్త సంతోష్‌గౌడ్, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ బాలమల్లు కుటుంబాన్ని పరామర్శించిన మండల యాదవ సంఘం నేతలు

తంగళపల్లి, ప్రభాతవార్త :
తంగళపల్లి మండలంలోని దేశాయిపల్లి గ్రామ సర్పంచి నకీర్తి బాలమల్లు తండ్రి నకీర్తి కుంటయ్య అనారోగ్యంతో మృతిచెందగా



మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్‌లు మంగళవారం సర్పంచ్ బాలమల్లు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సర్పంచ్‌ను పరామర్శించిన వారిలో మండల యాదవ సంఘం మండల అధ్యక్షులు బండి దేవేందర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, జిల్లా యాదవ సంఘం యూత్ నాయకులు మోతె మహేష్ యాదవ్, మండల యాదవ సంఘం నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్, రమేష్ తదితరులు ఉన్నారు.

# వెంగళాపూర్‌లో ఘనంగా ఎల్లమ్మ పట్నాలు



గొల్లపల్లి,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెంగళవారం గ్రామంలో శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి పట్నాలు,బోనాల ఉత్సవాలు గౌడ కులస్తుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.రేణుక దేవి ఉత్సవాలలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అంతకుముందు డప్పుచప్పులతో బైండ్ల వారి జమిడిక నాదాలతో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.అధిక సంఖ్యలో మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను ఊరేగింపుతో వెళ్లి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కులదైవం ఉంటుం దని వారి ఆచార సాంప్రదాయాల ప్రకారం పండగలు చేయడం వల్ల ఆ వంశానికి,కుటుంబాలకు మేలు కలుగుతుందని అన్నారు.ఈ ఉత్సవాలలో ఎంపిపి నక్క శంకరయ్య,జెడ్పిటిసి గొస్కుల జలేంధర్,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,జగిత్యాల జిల్లా ప్యాక్స్ చైర్మన్ అధ్యక్షుడు డా.సుంకిసాని రాజసుమన్ రావు,చందోళి ప్యాక్స్ చైర్మన్ వెంకటమాధవ రావు,ఎఎంసి చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు,వైస్ చైర్మన్ లింగారెడ్డి,మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బొల్లం రమేష్,పట్టణ అధ్యక్షుడు పడాల జలేంధర్,గ్రామ సర్పంచ్ గుండ రమ్య,మాజీ సర్పంచ్ బలభక్తుల కిషన్,సీనియర్ నాయకులు గుండ గంగయ్య,గౌడ సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్,గౌడ కులస్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ చరిత్ర.....

భారతదేశంలో ఒక పుణ్యభూమి.ఎందరో దేవతలకు జన్మస్థలంగా ప్రసిద్ధిగాంచిన ఈనేలలోనే విష్ణుమూర్తి యొక్క దశావతారాలు పుట్టాయి.శట్చక్రవర్తులుగా పేరుగాంచిన హరిచంద్రులు ఈ నేలపైనే జన్మమొందింది.పంచ కన్యలైనటువంటి సీత,ద్రౌపది,మండోదరి,తారదేవి,అహల్యలను కనిన నేల ఇది.ఇటువంటి భారతదేశమందు యాగ యజ్ఞ ఫలాలుగా ఎందరో దేవతలు జన్మించింది.అలా జన్మించి అందరికీ అదర్మప్రాయంగా మారి అందరిపాలిట దైవంగా పరిగణించబడుతున్న వారిలో రేణుకా ఎల్లమ్మ కూడా ఒకరు.ేంణుకా దేవిని వివిధ ప్రాంతాలలో వివిధ నామాలతో పిలుస్తారు.ఒగ్గు కథ ప్రకారం శృష్టికి పూర్వం త్రిమూర్తులను శృష్టించి పసిపాపలుగా ఆడించినందున తనని జగధంబ అని పిలుస్తారు.ఎల్లరకు అమ్మ కనుక ఎల్లమ్మ అని ఊరికి ఎల్లల్లో ఉండడం వలన ఎల్లారమ్మ అని, చండాల వాటికలో ఉద్భవించిన ందున మాతాంగి అని,,ఆటలమ్మ మసూచి వంటి కుంకుళమ్మఅని, ఆటలమ్మ మసూచి వంటి వ్యాధుల నివారణ చెయ్యడం వలన మారెమ్మ అని పోచమ్మ అని ముత్యాలమ్మ అని ఇలా వివిధ పేర్లతో కొనియాడుతారు భక్తులు. ఇంతటి మాహిమాన్వితమైన ్టువంటి ఈ దేవేరి శాక్షాత్తు పరమ శివుని స్వరూపం ఐనటువంటి జమదగ్ని మహర్షి యొక్క ఇల్లాలు.త్రికాల జ్ఞాని త్రినేత్రుడు ఐనటువంటి జమదగ్ని భార్య ఐనటువంటి రేణుకాదేవి శాక్షాత్తు పార్వతి యొక్క ప్రతిరూపముగా కొలుస్తారు జనులు.జమదగ్ని మహర్షికి అగ్ని మీద,రేణుకాదేవికి నీటి మీద నియంత్రణ శక్తి కలదు.

రేణుక జననము......

పూర్వం దక్షిణాన కుబ్జ (విదర్భ) రాజ్యాన్ని ప్రస్నాజిత్తు అను రాజు పరిపాలించుచుండెను.ఆ రాజుకి ముగ్గురు రాణులు.తను జగన్మాత దుర్గ యొక్క కృపా కటాక్షములతో తన రాజ్యాన్ని శుభిక్షంగా సుఖసంతోషాలతో పరిపాలిస్తూ ఉన్నాడు. కానీ రాజుకు వివాహం అయి కొన్ని సంవత్సరాలయినా సంతానం కలుగకుండెను.ఆ వేధన రాజుని,రాజ్యాంలో ప్రజల్ని ఎంతో దు:ఖదాయకంగా మార్చివేసింది.కాగా కొన్నాళ్లకు దుర్గమ్మ తల్లి చక్ర మహిమ వలన రాజు గారి యొక్క పెద్ద భార్య గర్భం దాల్చింది.నిండు పౌర్ణమినాడు చందమామ వంటి ఆడబిడ్డకు జన్మనివ్వగా ఆ బిడ్డకు రేణుకా అని పేరు పెట్టెను.పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్టుగా మిక్కిలి ఆధ్యాత్మిక శోభతో భగవంతుని యందు భక్తి కలదై శక్తి సంపన్నురాలుగా సాగెను.నిలుచున్న చోట వర్షం కురిపించగల శక్తి పొందుట వలన ఆకాశం యందు నియంత్రణ సంపాదించెను.

**రేణుకాదేవి శిరచ్ఛేదనం..**

శ్యాప విముక్తురాలైన రేణుక సంతోషంతో భర్తను కలవాలని మరల అలంపూర్ సంస్థానానికి వచ్చి జమదగ్ని ముందు జరిగినదంతా చెప్పింది.అది విన్న జమదగ్ని మిక్కిలి కోపోద్రిక్తుడై నన్ను ఎగతాళి చేయుటకు ఇక్కడి వచ్చితివా అని రేణుకను తిరస్కరించి ఆశ్రమ బహిష్కరణ చేసెను.ఆమె ఆశ్రమం విడిచి వెళ్లనని ఇక్కడే ఉంటానని అనడంతో జమదగ్ని వీరకోపంతో తమ పుత్రులను పిలిచి ఆశ్రమం నుండి తనను పంపండి లేదా నా ఆగ్రజ్వాలలతో తనను భస్మం చేస్తానని చెప్పగా,అప్పుడు రేణుక స్వామి నీ చేతుల్లో చనిపోవడం కంటే అంతకన్నా అదృష్టం ఉండదని చెప్పెను.జమదగ్ని అప్పుడు అపవిత్రురాలైన నిన్ను నా జ్వాలలు తాకుటకు వీలు లేదని నీకు ఇక శిరచ్ఛేదనే మార్గమని,కొడుకులను పిలిచి మీ తల్లి రేణుక యొక్క శిరస్సు ఖండించమని ఆజ్ఞాపించెను. మొదటి ముగ్గురు కుమారులు కన్నతల్లిని చంపి క్షమించారని పాపం మేము చేయలేమని చెప్పి తిరస్కరించగా,జమదగ్ని ఆ ముగ్గురు కుమారుల మీద కోపంతో భస్మము చేసెను.నాలుగవ వాడైన పరుశరాముడిని పిలిచి తల్లితల నరకమని ఆజ్ఞాపించగా,రేణుకాదేవి పరుశరాముని చూసి నాకు పుత్రశోకం కలుగకుండా నీ తండ్రి మాటను విని నా తల నరకమని తల వంచెను.పరుశరాముడు తల్లి మాటలకు కన్నీరు కారుస్తూ నా తండ్రి మాటకు తలవంచి తల్లి రేణుక శిరస్సును నరికెను.అప్పుడు రేణుక తల ఉగ్రరూపం దాల్చి,అనేకములుగా మారి వివిధ ప్రాంతాలలో పడింది.అలంపూర్ సంస్థానంలో ఉండవెల్లి ప్రదేశంలో చండాల వాటికలో అమ్మవారి శిరస్సు పడెను.దానిని ఆదిశక్తి శిరస్సుగా గుర్తించి,అలంపూర్ వాసులు శిరస్సును తాకి పూజలు చేసెను.

రేణుకాదేవి పున:జన్మ.......

తన ఆజ్ఞ పాటించినందుకు జమదగ్ని పరుశరాముణ్ణి మూడు కోరికలను కోరుకొనుమని అనగా,అప్పుడు పరుశరాముడు సోదరులు,తల్లిని భాధతో మొదటిగా ఈ విషాధ సంఘటనకు కారణమైన తన తండ్రి క్రోధమును వదిలేయమని చెప్పెను.అప్పుడు క్రోదదేవత ఇక సెలవు అని తనలో నుండి వెళ్లిపోయెను.రెండవ కోరిక తన ముగ్గురు సోదరులను కూడా బతికించమని కోరెను అప్పుడు జమదగ్ని తన మరచెంబులో నీరు తీసి వాళ్ల బూడిద మీద చల్లగా వారు మరల బ్రతికెను.

# ఆడబిడ్డలకు సర్కార్ కానుక కళ్యాణ లక్ష్మి

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



రామడుగు ప్రభాతవార్త:
పేదింటి ఆడబిడ్డల కోసం తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం కొండంత భరోసా అని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 66 మంది లబ్దిదారులకు 66,07,656 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సుంకె రవిశంకర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ పని చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఆడపిల్లల పెళ్లి చేయాలంటే ఆడబిడ్డల తల్లిదండ్రులు అప్పు చేసి పెళ్లి చేసేవారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ ఆడబిడ్డలకు మేనమామగా మారి ఒక లక్ష నూట పదహారు రూపాయలను పేద ప్రజలకు చెక్కుల రూపంలో నేరుగా ఇస్తున్నారని అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ఆడబిడ్డలకు ఒక భరోసాగా ఉందని గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆడ బిడ్డలకు ఆర్థిక భరోసా ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కలిగేటి కవిత, మార్కెట్ కమిటి చైర్మెన్మామిడి తిరుపతి, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడిఒ బాస్కర్‌రావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు శుకృద్దిన్, పార్టీ మండల అద్యక్షులు బండ అజయ్ రెడ్డి, ఎంపిటిసి సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## ఆరవ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు



చొప్పదండి ప్రభాతవార్త:
ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాల్లో భాగంగా చొప్పదండి మున్సిపల్ పరిధిలోని ఆరోవార్డులో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని స్థానిక ఆరోవార్డు కౌన్సిలర్ జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగారాజు పరిశీలించారు. మున్సిపల్ కార్మికులతో స్థానిక కౌన్సిలర్ మమేకమై వారితో మురికినీటి కాలువలు తీయడంలో పాలు పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి రోగాలు రాకుండా ముందస్తుగా మురికి కాలువలను శుభ్రం చేయడం జరుగుతుందని తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయితీ మున్సిపాలిటిలలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి చేస్తూ ప్రజారోగ్యంపై దృష్టి కేంద్రీకరించిందని ఎమ్మెల్యేసుంకె రవిశంకర్ మున్సిపాలిటిపై ప్రత్యేక శ్రద్దచూపించిఅనేక నిధులు తీసుకురావడం జరిగిందని అన్నారు. అనంతరం గడ్డిమందు, బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణకు దోమల మందు అనేక రోగ నివారణ చర్యలు చేపడుతున్నామని ఈ సందర్బంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్, మేనేజర్ ప్రశాంత్, సానిటరి ఇన్‌స్పెక్టర్ అంజయ్య, వార్డు ఇంచార్జీ శ్రీనివాస్, బాబర్,సంబోజి మల్లికార్జున్ వడ్లూరి వెంకటస్వామి, వడ్లూరి శోభన్‌బాబు, వడ్లూరి శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు.

## కొట్టె లక్ష్మణ్ నేత్రాలు సజీవం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన కొట్టె లక్ష్మణ్ (58) మరణించగా వారి కుటుంబ సభ్యుల లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి కి సమాచారం అందించి నేత్రదానం చేస్తామని తెలిపారు. ఈ సందర్బంగా చొప్పదండి లయన్స్ క్లబ్ వారు వారి కుటుంబ సభ్యుల కొరిక మేరకు కొట్టె లక్ష్మణ్ నేత్రాలను ఎల్వి ప్రసాద్ ఐ హస్పిటల్ టెక్నిషియన్ గాజుల సతీష్ ద్వారా సేకరించి హైద్రాబాద్‌లోని ఎల్ వి ప్రసాద్ ఐ హస్పిటల్‌కు తరలించారు. ఈసందర్బంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ కొల్లూరి జితేందర్ మాట్లాడుతూ వీరి నేత్రాలు ఇద్దరు అందులకు చూపును ఇస్తాయని వారు బౌతికంగా మరణించిన వారి నేత్రాలు సజీవంగా ఉంటాయని అన్నారు. ఈ సందర్బంగా పుట్టెడు దు:ఖంలోను ఉదారతను చాటిన మృతుని కటుంబ సభ్యులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపి, నేత్రదాత కీర్తిశేషులు కొట్టెలక్ష్మణ్‌కు శ్రద్దాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే కప్ క్రికెట్ పోటీలు ప్రారంబించిన సుడా ఛైర్మన్

తిమ్మాపూర్ ప్రభాత వార్త :



తిమ్మాపూర్ మండలం రేణికుంటా టోల్ గేట్ వద్ద తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కప్ క్రికెట్ పోటీలను మంగళవారం సుడా చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు జీ.వీ రామకృష్ణారావు ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రోత్సహాకబహుమతులు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీ.అర్ ఎస్ పార్టీ మండల అద్యక్షులు రావుల రమేష్,ఉప సర్పంచ్ కుంభం శ్రీనివాస్,ఎంపిటీసీ కనకం కొంరయ్య,ల్యాగల దేవేందర్ రెడ్డి,ఎలుక అంజనేయులుతదితరులు పాల్గోన్నారు.

# ప్రతి ఒక్కరికి కార్పోరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**రోగులకు వైద్యంలో ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దు**

**వైద్యులు,సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలి**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

*జగిత్యాల బ్యూరో్,ప్రభాతవార్త :*

రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి కార్పొరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మాతా శిశులో 12 లక్షల 50 వేల నిధులతో ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించి అనంతరం జిల్లా కేంద్రంలో రూ.75 లక్షల నిధులతో రేడియాలజీ ల్యాబ్,భవనాన్ని ప్రారంభించి,అనంతరం జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల



భవన నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డ నాటినుండి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో జిల్లాల



ఏర్పాటుతో పాటు ఆసుపత్రులు ఆధునీకరణ నూతన ఆసుపత్రులు ప్రారంభించడం నూతన మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడంతో పాటు ల్యాబ్లు సిటి స్కాన్ సెంటర్లు రేడియాలజీ సెంటర్లు వైద్యరంగంలో అవసరం ఉన్న వాటి అన్నింటిని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.అంతే కాకుండా ప్రైవేట్ ఆసుపత్రికి దీటుగా రాష్ట్రంలోని ప్రజలందరికీ ప్రభుత్వాసుపత్రులలోనే కార్పోరేట్ వైద్యం అందించాలని ఉద్దేశ్యంతో నూతన డాక్టర్ల నియమించడంతో పాటు వైద్యరంగంలో వెనుకడుగు వేయకుండా రోగులకు ఎలాంటి ఇబ్బందులు వేయకుండా రోగులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా చికిత్సలు చేసి ఇంటి వరకు సాగనంపడం జరుగుతుందన్నారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ మెడికల్ కాలేజి ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని నూతన ఆసుపత్రులు ఏర్పటుచేసి అన్ని రకాల రోగులకు అవసరమైన నూతన పరికరాలతో సెంటర్లు ఏర్పాటు చేస్తూ రోగులకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు.రోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,ఎంపి వెంకటేష్‌నేత,కలెక్టర్ యాస్మీన్‌బాషా,లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,డిఎంహెచ్‌వో శ్రీధర్,సుపరిండెంటెంట్ రాములు,స్థానిక కౌన్సిలర్ శ్రీలత,వైద్య సిబ్బంది,కౌన్సిలర్‌లు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిలువెత్తులా ముంచుతున్న కేసీఆర్ ప్రభుత్వం

**-- నత్తనడకన సాగుతున్న కొనుగోలు పనులు,**

**కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన వరి ధాన్యం**

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రైతు కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... రైతులను మోసం చేస్తున్న ఈ కేసీఆర్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి ఉన్నాయి అయినా నత్త నడకన సాగుతున్న కొనుగోలు కేంద్రాలను పట్టించుకునే నాయకుడే కరువైనట్లు ఉందన్నారు. రైతులకు చేసింది ఏమి లేదని రైతు పండించిన ప్రతి వరి గింజను కొనేదాకా రైతుల పక్షాన రైతులకు వెన్నంటి ఉంటామని రైతులకు భరోసా కల్పించారు. రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి ప్రభుత్వానికి మద్దతు పలకాలని



రైతాంగాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కసిపేట లింగయ్య, ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీ కన్నం అంజయ్య, కౌశిక్, హరి, కేశవ రావు, పుల్లూరి పృథ్వీరాజ్, మాజీ సర్పంచ్ తాజ్, పుల్ల సదయ్య, కొంగరి అనిల్, మధునయ్య, కుక్కుల మహేందర్, అనిల్ రావు, కనకయ్య, హరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి చెరువులను, కుంటలను ఆక్రమిస్తే రెవెన్యూ చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని శంకరపట్నం తహశీల్దార్ గూడూరి శ్రీనివాస్ రావు ఆక్రమణ దారులను హెచ్చరించారు. మంగళవారం మండలంలోని కాచాపూర్ గ్రామంలోని చెరువును రైతు ఆక్రమిస్తున్నాడని గద్దపాక, కల్వల ప్రాజెక్టు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కీసర సంపత్ అధ్యక్షతన తహశీల్దార్ గూడూరి శ్రీనివాస్ రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.... మండల పరిధిలోని ఉన్న గ్రామాల్లో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చెరువులు, కుంటల్లో నీటిని నింపాలని ఆ నీటితో వ్యవసాయం, ఇతర కులవృత్తులతో కుటుంబాలను పోషించుకోవచ్చునని, ప్రభుత్వ ఉత్తర్వులు అందించి చెరువులు, కుంటలు ఆక్రమిస్తే ఆక్రమణ దారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాచాపూర్ ఊర చెరువులో గ్రామానికి చెందిన అంబటి జైపాల్ రెడ్డి చెరువును ఆక్రమిస్తున్నాడని గద్దపాక, కల్వల మత్స్యకార్మిక



సంఘం నాయకులు ఫిర్యాదు చేశారని మత్స్యకార్మిక సంఘంలో ఫిర్యాదు మేరకు రెవెన్యూ శాఖ పరంగా పోలీసులను చర్యలు తీసుకోవాలని, పోలీసులకు ఫిర్యాదు కూడా చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు కీసర సంపత్, గద్దపాక మాజీ ఎంపిటిసి భూమా సంపత్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భూమా సంపత్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భూమా రవీందర్, నాయకులు సంపత్, శ్రీనివాస్, తిరుపతి, రవి, అనిల్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపిన జిపి కార్యదర్శులు

*జగిత్యాల,ప్రభాతవార్త :*



జెపిఎస్‌ల క్రమబద్ధీకరణ ప్రకటన నేపథ్యంలో భాగంగా జగిత్యాల రూరల్ ఇంచార్జీ ఎంపిపి రాజేంద్రప్రసాద్,అర్బన్ జెడ్పిటిసి మహేష్ కృతజ్ఞతలు తెలియజేసిన జగిత్యాల రూరల్,అర్బన్ మండల పంచాయతీ కార్యదర్శులు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాజేశ్వరి,శైలజ,ఎంపివో రవిబాబు,సలీం కూడా సన్మానించి స్వీట్లు పంచడం జరిగింది.

# పడ్కల్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమం

*ఎండపల్లి,ప్రభాతవార్త :*




జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పడ్కల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్టేట్ కో ఆర్డినేటర్ ఆఫీసర్ కెఎన్ చారి సందర్శించారు.వైకుంఠదామం,సెగ్రిగేషన్ షెడ్,తెలంగాణ క్రీడా ప్రాంగణం,నర్సరీ,రీడింగ్ రూంలను సందర్శించారు.కార్యక్రమంలో పడ్కల్ గ్రామ సర్పంచ్ కంది లావణ్య-విష్ణు,ఉప సర్పంచ్ అరిగెల స్వామి,వార్డు సభ్యులు,జగిత్యాల పంచాయతీ డివిజన్ పంచాయతీ అధికారిని డి.కనుకదుర్గ,ఎంపిడివో ఆకుల సంజీవరావు,ఎంపివో గాజుల శ్రీనివాస్,ఏపివో నగునూరి అనిల్ కుమార్,పంచాయతీ కార్యదర్శి విజయ్,గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పడి వ్యక్తి మృతి

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*



జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో మంగళవారం సాయంత్రం పిడుగు పడి వ్యక్తి మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.... వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామంచ కొమురయ్య అనే వ్యక్తి ఉపాధి నిమిత్తం జమ్మికుంట మండలం నాగంపేటలో గ్రామంలో కొంతకాలం నివాసం ఉంటున్నాడని తెలిపారు. అతను ఉపాధి నిమిత్తం కూలీ పనికి వెళ్లగా ఉరుములతో, మెరుపులతో కూడిన వర్షం పడుతుండగా మూత్ర విసర్జనకై వెళ్లగా ఆకస్మాత్తుగా అతనిపై పిడుగుపడి అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య ఇద్దరు, కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన మృతిని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు కోరుతున్నారు.

# రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ అఖిల్ మహాజన్



చందుర్తి, ప్రభాతవార్త : వార్షిక తనిఖీల్లో భాగంగా రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి అడిగి తెలుసుకున్నారు. గత మూడు సంవత్సరాల నుండి నమోదవుతున్న కేసుల గురించి కంపారిటివ్ స్టేట్మెంట్‌ను పరిశీలించి అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రయల్స్‌లో ఉన్న సిడి ఫైల్స్‌ను, గ్రేవ్ కేసులలో ఉన్న సిడి ఫైల్స్, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో అధికారులు సిబ్బంది పోటీ పడి విధులు నిర్వహించాలని అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. వర్టికల్ వారీగా అధికారులు సిబ్బంది విధులు నిర్వహించాలని ప్రజల సమస్యలు తీర్చడానికి ఎళ్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. స్టేషన్ల పరిధిలోని రౌడీలు, సస్పెక్ట్ మరియు సంఘ విద్రోహ శక్తులపై నిరంతర నిఘా ఉంచి వారి కదలికలను గమనించాలన్నారు. బ్లూ కోల్ట్, పెట్రోకార్ 24/7 గసీనత నిర్వహిస్తూ, పెట్రోలింగ్ నిర్వహించే సమయంలో సిబ్బంది పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. విలేజ్ పోలీసు అధికారి వారంలో రెండు మూడు సార్లు వారికి కేటాయించిన గ్రామాలను సందర్శించి ప్రజలకు అందుబాటులో ఉంటూ సమగ్ర సమాచారాన్ని సేకరిస్తూ, డయల్ 100, గల్ఫ్ మోసాలు, సైబర్, సీసీ కెమెరాలు ఉపయోగం మొదలగు అంశాల మీద అవగాహన కల్పిస్తూ గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలపై ఆరా తీయాలన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ నాగేంద్రచారి, సిఐ కిరణ్ కుమార్, ఎస్ఐ ప్రభాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్లను, ఇంటి స్థలాలను వెంటనే వారికి అప్పగించాలి

## -ఎస్సి, ఎస్టి వర్కింగ్ జర్నలిస్ట్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు దాసం కిషన్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : మెట్‌పల్లి జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్లను, ఇంటి స్థలాలను వారికి అప్పగించాలని పత్రికా ముఖంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును ఎస్సి, ఎస్టి వర్కింగ్ జర్నలిస్ట్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు దాసం కిషన్ మంగళవారం కోరారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత సం.లో మెట్‌పల్లి జర్నలిస్టులకు కోరుట్ల జర్నలిస్టులతో సమానంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలో సమానంగా ఇంటి స్థలాలు కేటాయించారాన్నారు. కాగా అట్టి స్థలాల్లో ప్రభుత్వ పరంగా వర్తించే డబుల్ బెడ్ రూం ఇళ్ళు నిర్మించాలని కాంట్రాక్టర్‌కు అప్పగించారాని ఇంటి నిర్మాణ వ్యయం ప్రభుత్వ పరంగా వచ్చే డబుల్ బెడ్ రూం వ్యయం కంటె ఎక్కువ అవుతుందని కాంట్రాక్టర్ తెలుపగా కొందరు జర్నలిస్టులు ఎక్కువ అయ్యే ఖర్చును వారే భరిస్తున్నారాని కొన్ని ఇండ్లు నిర్మాణం పూర్తయ్యే దశలో ఉన్నాయని, కొన్ని ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని, కొన్ని ఇండ్లు ఇంటి స్థలాలకే పరిమితమయ్యాయని ఇలాంటిసమయంలో కొందరు మెట్‌పల్లి జర్నలిస్టులకు ఇళ్ళు ఇవ్వవద్దని జిల్లా స్థాయిలో పిర్యాదులు చేస్తున్నారాని నియోజకవర్గ ప్రథమ పౌరుడు(ఎమ్మెల్యే) జర్నలిస్టులకు నియోజకవర్గంలో ఇళ్ళు, ఇళ్ల స్థలాలు కేటాయించవచ్చని తెలిపారు. ఈ సంవత్సరం చివరలో సెప్టెంబర్ నెల వరకు ఇంటి నిర్మాణాలు పూర్తయ్యేందుకు సమయం ఎక్కువ లేనందున ఎమెమల్యే పెద్ద మనుసుతో ఆలోచించి ఎవరికి కేటాయించిన ఇళ్ళను, ఇళ్ల స్థలాలను వారికి అప్పగించాలని కోరారు.

# పీచుపల్లిలో కౌలు రైతు ప్రాణం తీసిన అప్పు వివాదం....

## వడ్ల కొనుగోలు అమౌంట్‌లో అప్పు రికవరీ ప్రయత్నం చావుకు కారణం

## నష్ట పరిహారం కోరుతూ శవాన్ని ఇంటి ముందు వేసి శాంతియుత నిరసన



చిగురుమామిడి, ప్రభాతవార్త : చిగురుమామిడి మండలం పీచుపల్లి గ్రామంలో ఓ కౌలు రైతు తాను చేసిన అప్పు వివాదంలో వేధింపులు బరించలేక మానసిక క్షోభ తట్టుకోలేక తనకు తానే అతిగా ఆల్కహాల్ సేవించి మరణించిన ఘటనకు సంబంధించిన కేసులో స్థానికులు, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం పోతరవేని రాజయ్య (49) అనే రైతు గ్రామానికి చెందిన నేరెళ్ళ కనుకయ్య వద్ద భూమిని కౌలుకు తీసుకొని వరి పంట వేశాడు. పంట చేతికిరాగానే ధాన్యాన్ని విక్రయం నిమిత్తం గ్రామంలోని డీసీఎంఎస్ కేంద్రంలో ఉంచాడు. ఈ క్రమంలో మృతుడు రాజయ్య ఇదే గ్రామానికి చెందిన గడ్డం జగ్గారెడ్డి అనే రైతు వద్ద కొన్ని రోజుల కిందట అవసరాల నిమిత్తం కొంత అప్పుగా తీసుకున్నాడు. అప్పును తిరిగి చెల్లించాలని పలుమార్లు రాజయ్యను, జగ్గారెడ్డి కోరినప్పటికి అప్పు తీర్చలేకపోయాడు. ఇదే అదనుగా రాజయ్య ధాన్య కొనుగోలు అనంతరం వచ్చే అమౌంట్‌ను జగ్గారెడ్డి పేరుమీద అప్పు కింద తీసుకునే ప్రయత్నం చేసిన క్రమంలో విషయం తెలుసుకున్న రాజయ్య ఇలా నాకు రావల్సిన అమౌంట్‌ను దౌర్జన్యంగా జగ్గారెడ్డి పేరు మీద ఎలా ఇస్తారని ఆవేదన చెంది మానసికంగా కృంగిపోయి అచేతన స్థితిలో అతిగా ఆల్కాహాల్ సేవించటం వలన మృతి చెందినట్లు వారు తెలిపారు. అనంతరం సదరు అప్పు ఇచ్చిన జగ్గారెడ్డి ఇంటి ముందు శవాన్ని వేసి మృతుడి బంధువులు, కుటుంబ సభ్యులు మంగళవారం రోజున శాంతియుత నిరసన తెలిపారు. కేవలం ఇచ్చిన అప్పు రికవరీ చేసే ప్రయత్నంలో మానసికంగా వేధించి రాజయ్య మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నారు. ఈ క్రమంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా తిమ్మాపూర్ సీఐ పర్ల రమేష్, ఎస్సై సామల రాజేష్, పోలీస్ సిబ్బంది సంఘటన స్థలంలో ఉండి నిరంతరం పరిశీలిస్తున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుదార్తి మహేందర్, నాయకులు పెసరి రాజేశం, పీచు సత్యనారాయణరెడ్డి, కూరెల్ల వెంకటయ్య, పీచు జనార్ధన్‌రెడ్డి, పొన్నం సంపత్, ముక్కెర సదానందం, కూరెల్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు. అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకుల వేధింపుల వల్లే నా తండ్రి చనిపోయాడు తన తండ్రికి రావల్సిన కౌలు వరి ధాన్య కొనుగోలు అమౌంట్‌ను అప్పు రికవరీలో భాగంగా కొనుగోలు కేంద్రం ద్వారా అధికారాన్ని ఉపయోగించి జగ్గారెడ్డి పేరు మీద ఆన్‌లైన్ చేయించి అమౌంట్ తీసుకునే ప్రయత్నంలో భాగంగానే తన తండ్రి దు:ఖించి, మానసిక వేధింపులు భరించలేక, ఎదుర్కొనే బలం లేక చనిపోయాడని అంటున్నాడు. జగ్గారెడ్డి దగ్గర అప్పు తీసుకున్న మాట మాత్రం వాస్తవమేనని మృతుడి కుమారుడు పోతరవేని పరశరాములు అంటున్నాడు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు



మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త : మెట్‌పల్లి మండలంలోని వెంపేట గ్రామంలో రేణుక ఎల్లమ్మ బోనాల జాతరను గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి బోనాల జాతరకు గ్రామంలోని భక్తులు భక్తి శ్రద్ధలతో తయారు చేసిన బోనంను నెత్తిన పెట్టుకుని డప్పువప్పుల మధ్య పోతురాజు విన్యాసాలతో ఆలయంకు ఊరేగింపుగా చేరుకున్నారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు బోనాల జాతరలో పాల్గొని అమ్మవారిని నెత్తిన పెట్టుకుని ఆలయంకు ఊరేగింపుతో చేరుకున్నారు. భక్తులతో పాటు ఎమ్మెల్యే అమ్మవారికి బోనంను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారి కళ్యాణం అంగరంగ వైభవంగా పురోహితులు జరిపారు. మండలంలోఇ ఆయా గ్రామాలలోని గౌడ కులాస్తులు జాతరలో పాల్గొని అమ్మవారికి బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘం నాయకులు పుల్ల చంద్రశేఖర్‌గౌడ్, పల్లి శ్రీనివాస్‌గౌడ్, పుల్ల ప్రతాప్‌గౌడ్, పల్లి శేకర్‌గౌడ్, పల్లి శ్రీనివాస్‌గౌడ్, కోడేటి రాజేందర్‌గౌడ్, పల్లి రాజేందర్‌గౌడ్, చిలివేరి శ్రీనివాస్‌గౌడ్, కోడేటి సాయిగౌడ్, పుల్ల వినయ్‌గౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలప్రిన్సిపాల్ సంజీవ్ ఆదేశాల మేరకు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఇంటర్మీడియట్ కొరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని మంగళవారం కళాశాల అధ్యాపకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉచిత అడ్మిషన్లు ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ ఉందని బిసి, ఎస్సి, ఎస్టి విద్యార్థులకు స్కాలర్‌షిప్ సౌకర్యం ఉందని ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాకులు సంతోష్‌కుమార్, నియాజ్, అహ్మద్, ప్రేమ్‌కుమార్, అనూష, రజితలు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలను ప్రారంభించిన రూరల్ సిఐ ఉపేందర్



తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండలంలోని బద్దెనపల్లి గ్రామంలో సిసి కెమెరాలను రూరల్ సిఐ ఉపేందర్, ఎస్ఐ లక్ష్మారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిసి కెమెరాలు నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నేరస్తులను గుర్తించేందుకు సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. గ్రామాల్లో అందరూ సిసి కెమెరాలు అమర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సిలువల ప్రసూన నరసయ్య, మాజీ సర్పంచ్ అంజయ్య, అవునూరి వెంకటరాములు, ఆంజనేయులు, మల్లేశం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గైనకాలజిస్టు సర్కార్ డాక్టర్ రాక కోసం.. గర్భవతులు ఎదురుచూపులు





- జమ్మికుంట సామాజిక సర్కార్ ఆసుపత్రిలో ఘటన

**జమ్మికుంట, ప్రభాతవార్త:** సర్కార్ దవాఖాన అంటేనే సమాజం ఏవగింజుకునే రోజులు పోయి ఇప్పుడిప్పుడే ఈ దావాఖానల వైపు ప్రజలు మొగ్గ చూపుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ ఆసుపత్రులలో 100శాతం ప్రసవాలు జరగాలంటూ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో నీరుగారిపోతున్నది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రాంతంలో మంగళవారం వార సంత ఉండడంతో గ్రామాల నుండి, పట్టణం నుండి ఉదయం 9గంటల వరకే 23మంది గర్భవతులు ఆసుపత్రికి చేరుకుని డాక్టర్ల పిలుపుకోసం కూర్చుండిపోయారు. 11.00 గంటలు కావస్తున్న ఎండ తీవ్రత కావడం, ఉక్కపోత, వేడిగాలులు వీయడం, దీనికి తోడు ఈ సర్కార్ దావాఖానలో ఓపి పేషంట్లు కూర్చునే హాల్‌లో ఒక్క ఫ్యాన్ కూడా లేకపోవడంతో గర్భవతులు వాళ్ల చేతిలో ఉన్న డాక్టర్ ప్రిక్షిప్షన్ కార్డులతో గాలి ఊపుకుంటూ గంటల తరబడి నిరీక్షించిన సంఘటన గర్భవతులను, వారి కుటుంబ సభ్యులను తీవ్ర ఆవేదనకు గురి చేసింది. ఆసుపత్రి వద్దకు మీడియా వచ్చిన విషయాన్ని తెలుసుకున్న స్త్రీ వైద్య నిపుణురాలు(గైనకాలజిస్టు) డాక్టర్ నాగనందిత ఆగమేగలామీద 11.45 నిమిషాలకు ఆసుపత్రి చేరుకున్నది. అప్పటికే జనరల్ ఓపి పేష ంట్లు 100మందికి పైగా ఆసుపత్రిలో ఇతర ఎంబిబిఎస్ డాక్టర్ కోసం పడిగాపులు కాస్తున్నారు. గైనకాలజిస్టు డాక్టర్ నాగనందిత అప్పటికే అమె సొంత క్లినిక్‌లో వైద్య సేవలు చేస్తూ ఉండిపోయారని, మీడియా రావడం వల్ల వచ్చారని, గర్భిణీ స్త్రీల కుటుంబసభ్యులు విలేకరులకు తెలిపారు. కనీసం గర్భవతుల కోసం, ఓపి పేషంట్ల కోసం హాల్‌లో ఫ్యాన్లు లేకపోవడం విడ్డూరమన్నారు. డాక్టర్‌లు కూర్చునే చాంబర్‌లో ఎసిలు ఉన్నాయని, ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు పట్టింపులేకపోవడం వల్లనే ఇలాంటి దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని గర్భవతులు వాపోయారు. ఎండ తీవ్రత తట్టుకోలేకపోతున్నామని, గర్భిణీ స్త్రీలు ధీనంగా ఆవేదన వ్యక్తం చేసారు. అక్కడికి వచ్చిన డాక్టర్ నాగనందితను మీడియా ప్రశ్నించగా తాను సర్జరీ పనిమీద బయట ఉన్నానని ఆమె తెలుపగా, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సర్జరా..? లేక హుజురాబాద్, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రులా...? అని ప్రశ్నించగా పొంతనలేని సమాధానం ఇస్తూ సమస్యను దాటవేసింది.

**ఆసుపత్రి సూపరిండెంట్ వివరణ..:** జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమేష్‌ను ప్రభాతవార్త జరిగిన సంఘటనపై వివరణ కోరగా ఆసుపత్రిలో 5గురు డాక్టర్లు ఉన్నారని, 3సిస్టర్లు, 13మంది సానిటేషన్ సిబ్బంది, 7ఎన్ఎంహెచ్ఎం లు పనిచేస్తున్నారని, నెలకు 10-15 కాన్పులు జరుతు తున్నాయని తెలిపారు. డాక్టర్ నాగనందిత రాకపోవడం పట్ల ఆయన సమాధానం ఇస్తూ నాకు ఆమె విషయంపై నాకు ఎలాంటి వివరణ నా దగ్గర లేదన్నారు.

**ఈ ఆసుపత్రిని పట్టించుకునే నాథుడే లేడు....:** జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిని 5సంవత్సరాల క్రితం 100పడకల ఆసుపత్రిగా మార్చడానికి 5కోట్ల రూపాయలతో ఆధునాతన నిర్మించిన ఇక్కడ వైద్యుల నిర్లక్ష్యంపు వైద్య సేవల వల్ల, డాక్టర్ల వద్ద సమయపాలన లేకపోవడం వల్ల ఇక్కడ సిబ్బందిని నియంత్రించలేకపోవడం వల్ల ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు ప్రభుత్వ వైద్యానికి రోజురోజుకు దూరం అవుతున్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, జిల్లా వైధ్యాధికారిని లలితాదేవి నెలకు 100 ప్రసవాలు ఈ ఆసుపత్రిలో జరిగేలా చర్యలు తీసుకోవాలని, అంఖితభావంతో పనిచేయాలని ఎన్ని సార్లు చెప్పిన ఇక్కడ వైద్యుల్లో ఎలాంటి మార్పులు రాలేదు. ఈ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్లకు కార్పోరేట్ స్థాయిలో పెద్ద పెద్ద ఆసుపత్రులు ఉండడం వల్ల 24గంటల సమయంలో కేవలం నాలుగు గంటల సమయం ప్రజావైద్యశాలకు కేటాయించలేకపోతున్నారు. ఎంబిబిఎస్ చదువుకున్న వైద్యులు 12గంటల పాటు ఆసుపత్రిలో పనిచేయవల్సి ఉండగా, రోజుకు ఒకరి చొప్పున విధులకు హాజరవుతున్నారని పేషంట్లు తెలిపారు. జమ్మికుంట సామాజిక ఆసుపత్రిపై జిల్లా కలెక్టర్, జిల్లా వైధ్యాధికారిని తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జమ్మికుంట ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గర్భవతులను విలేకరులు ప్రశ్నించగా తమపేర్లు రాయవద్దని ఇక్కడికి వచ్చి నరకం అనుభవిస్తున్నామని, వారి కళ్లలో నీళ్లు తిరిగాయి. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతియేటా అభివృద్ధి పనుల కోసం వస్తున్న లక్షలాది రూపాయల లెక్క పక్కదారి పట్టడం వల్లనే ఇంత పెద్ద దవాఖానలో ఓపి పేషంట్లకు ఒక్క ఫ్యాన్‌కూడా ఏర్పాటు చేయలేదు. ఆ నిధులు ఎక్కడ గల్లంతయ్యాయో.. పేషంట్లకు అందుతున్న సేవలపై ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిలు ఆసుపత్రిని సందర్శించి సర్కార్ దావాఖానను ఘాడిలో పెట్టవల్సిన బాధ్యత వారిద్దరిపై ఉందని పట్టణ ప్రజలు గుర్తు చేస్తున్నారు.

# జైలు శిక్షతో బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దు

- యువత చెడు వ్యసనాలకు బానిసలు కావోద్దు
- సంఘ విద్రోహ శక్తుల పై నిరంతరం నిఘా
- పాత నేరస్తుల పై ప్రత్యేక దృష్టి - అంకిత భావంతో విధులు నిర్వహించాలి
- పోలీసులకు ప్రజల సహకారం అందించాలి - వార్షిక తనిఖీలో ఎస్పీ అఖిల్ మహాజన్

**కోనరావుపేట,ప్రభాతవార్త:** చట్ట వ్యతిరేక పనులు చేసి జైల్ శిక్షతో బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ అఖిల్ మహాజన్ వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అధికారులు, సిబ్బంది అంకిభావంతో పాటు పోటీపడి విధులు నిర్వహించాలన్నారు. వర్టికల్ వారిగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించి, ప్రజా సమస్యల తీర్చడానికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ, మెరుగైనా సేవలందించాలన్నారు. రౌడీలు, సస్పెక్ట్స్, సంఘ విద్రోహ శక్తుల పై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. బ్లూకోల్ట్స్, పెట్రో కార్ 24 గంటలు గస్తీ నిర్వహించాలన్నారు. అదే సమయంలో సిబ్బంది పాత నేరస్తులను తనిఖీ చేయాలన్నారు. విలేజ్ పోలీస్ అధికారి ప్రతి వారంలో మూడు రోజులు వారికి కేటాయించిన గ్రామాలను సందర్శించి, ప్రజలతో మమేకం కావాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు, 100కు డయల్, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగహన కల్పించాలన్నారు. యువత చెడు వ్యవసానలకు అలవాటు పడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి కేసులు పట్టుపడితే మూడు నుంచి పది సంవత్సరాలు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. గంజాయి నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, 10 రోజుల్లో ఆరు కేసులు నమోదు చేసి, నిందితులను జైలుకు పంపించడం జరిగిందన్నారు. క్రైమ్ రేటు పూర్తిగా తగ్గేలా చర్యలు తీసుకుంటామని, సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకరావాలన్నారు. అంతకుముందు స్టేషన్‌కు విచ్చేసిన ఎస్పీకి పోలీస్ సిబ్బందితో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్టేషన్‌లో ఏతరహా కేసులు నమోదు అవుతున్నాయని, మూడు సంవత్సరాల నుంచి నమోదు అవుతున్న కేసులు గురించి కంపారిటివ్ తీర్మాణంను పరిశీలించి, అండర్ ఇన్వెస్టిగేషన్‌లోఉన్న సిడి ఫైల్స్‌ను,పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను,గ్రేవ్ కేసేస్‌లలో ఉన్న సిడి ఫైళ్లను, రికార్డులను పరిశీలించారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను, అబ్బాండెడ్ వాహనాలను పరిశీలించి,త్వరగా డిస్పోజల్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారీ,చందుర్తి సీఐ కిరణ్‌కుమార్, ఎస్ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.






# 25న కరీంనగర్‌లో టిసిఎస్ ఉద్యోగాల భర్తీ కోసం రాత పరీక్ష

- జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రముఖ ప్రైవేట్ కంపెనీ టాటా కన్సల్టెంట్ సర్వీసెస్‌లో ఉద్యోగాల భర్తీ కోసం ఈనెల 25న కరీంనగర్‌లో ఆ సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగాల భర్తీ కోసం అభ్యర్థలకు రాత పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాష ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ వావిలాలపల్లిలోని వివేకానంద డిగ్రీ,పిజీ కళాశాలలోని ఉద్యోగాల భర్తీ కోసం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 03 గంటల వరకు రాత పరీక్ష ఉంటుందన్నారు. 2021, 2022, 2023 సంవత్సరంలో రెగ్యులర్ విధానంలో బిబిఏ, బికామ్, బిఎస్సీ జనరల్ (సిఎస్, ఐటీ మినహా) బిఏ, బిబిఎమ్, బిబిఎఫ్, బిబిఐ కోర్స్‌లలో ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. నిర్దేశిత కోర్స్‌లలో 50 శాతం /సిజిపిఏ లేదా అంతకంటే ఎక్కువ స్కోర్ సాధించి ఉండాలన్నారు. 2 సంవత్సరాల కంటే ఎక్కువ గ్యాప్ ఉండకూడదని పెండింగ్ బ్యాక్‌లాగ్‌లు ఉండకూడదని అన్నారు. జిల్లాలోని అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతి, యువకులు తమ బయోడేటా విద్యార్హత ఒరిజినల్ సర్టిఫికేట్స్, అభ్యర్థి తాజా పాస్‌పోర్టు సైజ్‌ఫోటో ఏదేని ప్రభుత్వ గుర్తింపు కార్డు లతో కరీంనగర్‌లోని వావిలాల పల్లి వివేకానంద డిగ్రీ ,పిజి కాలేజి నందు 25 తారీఖు రోజున ఉదయం 9 గంటలకు రాత పరీక్షకు హాజరు కావాల్సిందిగా నిరుద్యోగ యువతను జిల్లా కలెక్టర్ కోరారు.

# విజయవంతంగా కొనసాగుతున్న సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సిఎం కప్ 2023 జిల్లా స్థాయి క్రీడా పోటీలు విజయవంతంగా కొనసాగుతున్నాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం గోదావరిఖని జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా రెండవ రోజు పోటీలను అదనపు కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల సంపూర్ణ సహకారం, జిల్లా అధికారులు, సిబ్బంది, క్రీడాకారులు, అందరి సమష్టి కృషితో సిఎం కప్ క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో వెంకట మాధవ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వై.తిరుపతి రావు, సంబంధిత జిల్లా అధికారులున్నారు.

# తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖ చిత్రం 2023 పుస్తకంను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు, సామాజిక వేత్తలకు తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖ చిత్రం పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో రాష్ట్ర ప్రణాళిక శాఖ హైదరాబాద్ ఆధ్వర్యంలో ముద్రించి జిల్లాకు పంపిన తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖ చిత్రం 2023 పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ఆవిష్కరించారు. 311 పేజీలు ఉన్న ఈ పుస్తకంను అవసరమున్న వారు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తు రూం నెంబర్ 208లోని ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో 150 రూపాయలు చెల్లించి పొందాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, సిపిఓ కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

